# నేటి ఈవార్తలు

EVARTHALU దినపత్రిక

సోమవారం MONDAY 26-1-2026 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00

సంపుటి: 1 Volume:1 | సంచిక: 207 Issue: 207

Published from Jagitial www.evarthalu.com


26 జనవరి 2026 - సోమవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:53 సూర్యాస్తమయం - సా. 6:04 తిథి అష్టమి రా. 9:15 వరకు తరువాత నవమి సంస్కృత వారం ఇందు వాసరః నక్షత్రం అశ్విని మ. 12:30 వరకు తరువాత భరణి యోగం సాధ్య ఉ. 9:03 వరకు కరణం విష్టి ఉ. 10:15 వరకు బవ రా. 9:15 వరకు వర్జ్యం ఉ. 8:43 నుండి ఉ. 10:15 వరకు దుర్ముహూర్తం మ. 12:51 నుండి మ. 1:35 వరకు మ. 3:05 నుండి మ. 3:49 వరకు రాహుకాలం ఉ. 8:16 నుండి ఉ. 9:40 వరకు యమగండం ఉ. 11:04 నుండి మ. 12:28 వరకు గుళికాకాలం మ. 1:52 నుండి మ. 3:16 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:17 నుండి ఉ. 6:05 వరకు అమృత ఘడియలు తె. 5:39 నుండి ఉ. 7:11 వరకు అభిజిత్ ముహూర్తం మ. 12:06 నుండి మ. 12:51 వరకు గమనిక: ౹౦ అనగా మరుసటి రోజున

## 11 మంది తెలుగోళ్లకు 'పద్మ' అవార్డులు

### దేశవ్యాప్తంగా 131 మందికి పురస్కారాలు.. ఐదుగురికి పద్మవిభూషణ్


**13 మందికి పద్మభూషణ్.. 113 మందికి పద్మశ్రీ అవార్డులు.. 2026 సంవత్సరానికి ప్రకటన**



న్యూఢిల్లీ: 2026 సంవత్సరానికి గానూ కేంద్రం ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి కేంద్రం పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. మొత్తగా 131 మందికి పద్మ అవార్డులు దక్కాయి. అందులో తెలుగు రాష్ట్రాల్లో 11 మంది ఉండగా, ఏపీ నుంచి నలుగురు, తెలంగాణ నుంచి ఏడుగురు ఉన్నారు.

## శుభాన్షు శుక్లాకు అశోక చక్ర

### 70 మందికి గ్యాలంటరీ అవార్డులు



అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించి చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాకు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. భారత దేశ కీర్తిని ఇనుమడింపజేసిన ఆయనకు కేంద్రప్రభుత్వం 'అశోక చక్ర'ను ప్రకటించింది. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గ్యాలంటరీ అవార్డులకు ఆమోదం తెలిపారు. 70 మంది ఆర్మీ అధికారులకు... వీరిలో మరణాంతరం ఆరుగురికి అవార్డులు ప్రకటించారు.

న్యూఢిల్లీ: త్రివిధ దళాల్లో విశేష సేవలందించిన వారిని గౌరవిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఆదివారం గ్యాలంటరీ అవార్డులను ప్రకటించింది. ఒకరికి అశోక చక్ర, ముగ్గురికి కీర్తి చక్ర, 13 మందికి శౌర్య చక్ర అవార్డులు ప్రదానం చేయనున్నారు. వీరిలో గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అత్యున్నతమైన గ్యాలంటరీ పురస్కారం అశోక చక్రకు ఎంపికయ్యారు.

కీర్తి చక్ర: మేజర్ అర్షదీప్ సింగ్, నయాబ్ సుబేదార్ డోలేశ్వర్ సుబ్బా, గ్రూప్ కెప్టెన్ -2 వ పేజీలో...



## కేటీఆర్.. పిట్ట బెదిరింపులకు భయపడ

### లీగల్ నోటీసులపై కేంద్రమంత్రి బండి సంజయ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులపై ఘాటుగా కౌంటర్ ఇచ్చారు కేంద్రమంత్రి బండి సంజయ్. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనను వ్యక్తిగతంగా దుర్భాషలాడారు అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు.

కరీంనగర్, జనవరి 25 (ఈవార్తలు): తన తలకాయను ఆరు ముక్కలు నరుకుతానన్నాడని, తనను వాడు వీడు అని ఏయే భాష పడితే ఆ భాషలో మాట్లాడాడు.. మరి ఇజ్జత్ దావా వెయ్యరాదా? అని ప్రశ్నించారు. -2 వ పేజీలో...

## ఇరాన్‌పై వార్!

### టెహ్రాన్‌వైపు అమెరికా యుద్ధ నౌకలు

**ఏ క్షణమైనా దాడి జరిగే అవకాశం.,. భయంతో బంకర్‌లోకి ఖమేనీ**



### 30,000 మంది మృతి!

- ఇరాన్ నిరసనల్లో భద్రతాదళాల ఊచకోత
- 18 చక్రాల ట్రక్కుల్లో మృతదేహాల తరలింపు
- ప్రముఖ పత్రిక 'టైమ్స్' సంచలన కథనం

అమెరికా సైన్యం, యుద్ధ నౌకలు, వైమానిక దళాలు ఇరాన్ దిశగా కదులుతున్నాయి. ఈ విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా తెలిపారు. ఇరాన్‌ను నిశితంగా గమనిస్తున్నామనీ భారీ సంఖ్యలో అమెరికా యుద్ధనౌకలు ఇరాన్ వైపు కదులుతున్నాయనీ, ఏమీ జరగకూడదనే తను భావిస్తున్నట్లు చెప్పారు. దావోస్ నుంచి అమెరికా వెళూతూ 'ఎయిర్‌ఫోర్స్ వన్' విమానంలో ట్రంప్ ఈ కామెంట్ చేశారు. యుద్ధనౌకలు, ఫైటర్ జెట్లు, క్షిపణి వ్యవస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు ఇరాన్ వైపు కదులుతుండటంతో భయాందోళనలు పెరిగాయి.

టెహ్రాన్: పశ్చిమాసియాలోని తమ సైనిక స్థావరాల రక్షణకే ఈ సేనలను మోహరిస్తున్నామని అమెరికా అధికారి ఒకరు వివరణ ఇచ్చారు. యుద్ధ విమానాలతో ఉన్న యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక, పలు గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్లు త్వరలోనే పశ్చిమాసియా ప్రాంతానికి చేరుకోనున్నా యి. ఈ క్రమంలో అమెరికా ఏ క్షణమైనా ఇరాన్‌పై దాడి చేయొచ్చని సీనియర్ మిలిటరీ అధికారులు చెప్పిన నేపథ్యంలో.. ఆ దేశ తరువాయి 2 వ పేజీలో...




## 'ఏబీఎన్ గెట్ అవుట్' అన్న బీఆర్ఎస్!

### పార్టీ కార్యాలయాల్లోకి చానల్ ప్రతినిధులకు నో ఎంట్రీ

### చర్చా కార్యక్రమాల్లో పాల్గొనవద్దని నేతలకు ఆదేశాలు

బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు పట్ల ఏబీఎన్ ఛానెల్ ప్రతినిధి వెంకటకృష్ణ వ్యవహరించిన తీరుకు నిరసనగా.. ఇకపై అన్ని రకాల బీఆర్ఎస్ పార్టీ సమావేశాలకు ఏబీఎన్ ఛానల్ ప్రతినిధులను అనుమతించకూడదని అధిష్ఠానం నిర్ణయించింది. అలాగే ఏబీఎన్ టీవీ చానల్ చర్చలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొనరాదని తెలిపింది.

హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. జనవరి 23వ తేదీన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానల్‌లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ పట్ల ఆ చానల్ ప్రతినిధి వెంకటకృష్ణ వ్యవహరించిన తీరును బీఆర్ఎస్ ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. గెట్ ఔట్ ఫ్రం మై చానల్ అని సదరు టీవీ చానల్ వ్యాఖ్యాత తరువాయి 2 వ పేజీలో...

## బంగారం-వెండి ధరలు



| | |
|---|---|
| బంగారం (గ్రాము-24 క్యారెట్స్): | రూ.16,026 |
| వెండి (గ్రాము): | రూ.365 |
| ప్లాటినం (గ్రాము): | రూ.8,182 |

## మూడ్రోజుల్లో పుర నగారా!

### ఫిబ్రవరిలో పోలింగ్.. ప్రభుత్వ కసరత్తు పూర్తి: ఉత్తమ్



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల వేడి ఒక్కసారిగా పెరిగింది. ఆదివారం నిజామాబాద్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వచ్చే రెండు మూడు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడుతుందని.. ఫిబ్రవరి నెలలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

నిజామాబాద్, జనవరి 25 (ఈవార్తలు): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు. ఈ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు. నిజామాబాద్ వంటి నగరాల్లో గతంలో పార్టీ కేడర్ పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్లే పరాజయం ఎదురైందని ఆయన విశ్లేషించారు. అయితే.. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్షగా మారుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొత్త రేషన్ కార్డుల జారీ, పేదలకు సన్న బియ్యం పంపిణీ వంటి నిర్ణయాలు రాష్ట్రంలో 85 శాతం మంది ప్రజలకు మేలు చేస్తాయని.. ఇది ఎన్నికల్లో తరువాయి 2 వ పేజీలో...



## కాపాడలేకపోయారు!

### నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు ఆహుతి.. రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): హైదరాబాద్‌లోని నాంపల్లి ఫర్నీచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాద ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో ఐదు మృతదేహాలను రెస్క్యూటీమ్ వెలికితీసింది. దాదాపు 22 గంటలకు పైగా సహాయక చర్యలు కొనసాగాయి. భవనంలోని సెల్లార్‌లో చిక్కుకున్నవారిని రక్షించేందుకు గోడలకు రంధ్రాలు చేసి లోపలికి ప్రవేశించిన రెస్క్యూ బృందాలు మృతదేహాలను గుర్తించాయి. మృతుల్లో ఇద్దరు తరువాయి 2 వ పేజీలో...

## విశ్వవాణి



పిస్టల్ రొయ్యలు తమ పెద్ద పంజాను సెకనుకు 100 కిలోమీటర్ల వేగంతో మూసివేసి, సూర్యుడి ఉపరితలమంత వేడిని (4,700 డిగ్రీలు, 218 డెసిబెల్స్ శబ్దం) సృష్టిస్తాయి. ఇవి నీటి అడుగున బుడగల ద్వారా షాక్ వేవ్‌ను పంపి, చేపలను వేటాడతాయి. ఇవి ఆల్ఫీడే కుటుంబానికి చెందినవి, పగడపు దిబ్బలలో నివసిస్తాయి.

## క్వాలిటీ కేరాఫ్ భారత్!

### భారతీయ ఉత్పత్తులు ది బెస్ట్ అనేలా ఉండాలి

### మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం తన రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 130వ ఎపిసోడ్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవం, భారత రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియల మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని వివరించారు. జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిందనే విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ రోజు రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకునేందుకు ఒక గొప్ప అవకాశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



## అభిషేక్.. ఆకాశమే హద్దు!

- సిక్సుల మోత మోగించిన ఓపెనర్
- తోడుగా సూర్య మరో హాఫ్ సెంచరీ
- 3వ టీ20లో టీమిండియా విక్టరీ
- టీ20 సిరీస్ సూర్య సేన కైవసం

-పూర్తి వివరాలు 'క్రీడావాణి' పేజీలో..



## మేడారంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి

### 30 ప్రాంతాల్లో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు.. జంపన్నవాగులో సిద్ధంగా 325 మంది స్విమ్మర్లు

ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర. ఈ మేడారం మహాజాతరకు కోట్లాది మంది భక్తులు తరలివస్తుంటారు. ప్రఖ్యాతలు కీర్తి ప్రతిష్ట పొందిన మేడారం జాతరకు వచ్చే లక్షలాది భక్తుల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టింది.

## రాశి ఫలాలు

26.1.2026

మేషం: ఇంటబయట శుభ ఫలితాలను పొందుతారు. సమాజంలో కీర్తిప్రతిష్టలు ఇనుమడిస్తాయి. దైవానుగ్రహం తో ముందుకు సాగుతారు. వృత్తి వ్యాపారాలలో భవిష్యత్తు ప్రణాళికను చేస్తారు. దైవ సేవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగాలలో ఉత్తమ ప్రయోజనాలు పొందుతారు. నిరుద్యోగులకు అనుకూలంగా ఉంటుంది.

వృషభం: శారీరక మానసిక అనారోగ్యాలు ఉంటాయి. ఇతరుల మీద మీ అభిప్రాయం మార్చుకోవడం మంచిది. అనుకొన్న సమయానికి అనుకున్న రీతిలో పనులు పూర్తికాక ఇబ్బందికి గురవుతారు. వృత్తి ఉద్యోగాలలో అధికారులు కోపానికి గురి కావల్సి వస్తుంది. వాహన ప్రయాణ విషయంలో జాగ్రత్త వహించాలి.

మిధునం: నూతన వస్తు, వాహన సౌకర్యం పొందుతారు. సమాజంలో కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. చేపట్టిన పనులలో కార్యసిద్ధి కలుగుతుంది. బంధుమిత్రుల సమాగమం ఆనందం కలిగిస్తుంది. కుటుంబ సభ్యులతో సఖ్యత కలుగుతుంది. ఉద్యోగులకు అనుకూలత పెరుగుతుంది. వ్యాపారాలు వృద్ధి చెందుతాయి.

కర్కాటకం: ఆకస్మిక ధన లాభం కలుగుతుంది. సంఘంలో విశేషమైన గౌరవమర్యాదలు పొందుతారు. నిరుద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వ్యాపార ఉద్యోగాలలో అధికారుల సహాయ సహకారాలు అందుతాయి. బంధు మిత్రుల నుండి శుభవార్తలు అందుతాయి.

సింహం: ఇతరులతో ఊహించని వివాదాలు కలుగుతాయి వ్యాపారమున ఆలోచన లో స్థిరత్వం లోపిస్తుంది. శరీర ఆరోగ్య సమస్యలు కొంత కలవర పెడతాయి. వృధా ఖర్చులు చేస్తారు. విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్త వహించాలి. సంతాన ఉద్యోగ ప్రయత్నాలు మందగిస్తాయి.

కన్య: ఆదాయం కంటే ఖర్చులు పెరుగుతాయి. చేపట్టిన పనుల్లో తొందరపాటు నిర్ణయాలు చేస్తారు. దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. పాత మిత్రులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.ఉద్యోగాలలో అంచనాలు అందుకుంటారు.

తుల: నూతన వస్త్ర ఆభరణాలు కొనుగోలు చేస్తారు. అన్ని వైపుల మంచి జరుగుతుంది. కొన్ని వ్యవహారాలు ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగుతారు. అనుకున్న పనులు అనుకున్న సమయానికి పూర్తవుతాయి. వృత్తిఉద్యోగాలలో ఆర్థిక అనుకూలత కలుగుతుంది. వ్యాపారాలు లాభిస్తాయి.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు కలుగుతాయి. సౌకర్యాల కొరత లేకున్నా ఇతరుల వలన ఇబ్బందులు ఉంటాయి. కారణం లేకుండానే కుటుంబ సభ్యులతో వివాదాలు కలుగుతాయి. నేత్ర సంబంధిత అనారోగ్య సమస్యలు విషయంలో జాగ్రత్త వహించాలి. వృత్తి ఉద్యోగాలలో సమస్యలు మానసిక చింతను కలిగిస్తాయి.

ధనస్సు: దూరపు బంధువుల నుండి శుభవార్తలు అందుతాయి. ఇంట బయట అనుకూల వాతావరణం ఉంటుంది. విలువైన వస్తువులను సేకరించి వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగ విషయంలో మీ ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. నిరుద్యోగులకు అనుకూల సమయం.

మకరం: చేపట్టిన పనులలో వ్యయ ప్రయాసలు అధికం అవుతాయి. బంధువుల నుండి ఋణ వత్తిడి పెరుగుతుంది. ఆధ్యాత్మిక చింతన కలుగుతుంది. వ్యాపార వ్యవహారాలలో ఒడిదుడుకులు ఉంటాయి. ఉద్యోగ విషయమై చెయ్యను పనికి నిందలు పడతారు. నిరుద్యోగ ప్రయత్నాలకు నిరాశ తప్పదు.

కుంభం: బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. చేపట్టిన పనులలో అవాంతరాలు అధిగమించి ముందుకు సాగుతారు. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. వృత్తి ఉద్యోగాలలో ఉన్నత కలుగుతుంది. విలువైన వస్తువులు బహుమతులుగా లభిస్తాయి.

మీనం: ఇతరులతో వివాదాలు కలిగిన విజయం కలుగుతుంది. వృత్తి, ఉద్యోగాలలో అధికారుల ఆదరాభిమానాలకు పొందుతారు. వ్యాపారపరంగా ఆత్మ విశ్వాసంతో స్థిర నిర్ణయాలు అమలుపరచి మంచి ఫలితాలను సాధిస్తారు. నిరుద్యోగులు లభించిన అవకాశాలను జారవిడువకుండా చూసుకో సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.

# ఇరాన్‌పై వార్!

**మొదటి పేజీ తరువాయి**

సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని టెహ్రాన్‌లోని ఓ బంకర్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఈ బంకర్ టెహ్రాన్‌లోని పలు సొరంగ మార్గాలకు కనెక్ట్ చేయబడి ఉన్నట్లు సమాచారం. కాగా, సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ బంకర్‌లోకి వెళ్లగా.. ఆయన రోజువారీ వ్యవహారాలు ఆయన చిన్న కొడుకు మసూద్ ఖమేనీ చూసుకుంటున్నట్లు.. అమెరికా విశ్వసనీయ వర్గాల సమాచారాన్ని ఉటంకిస్తూ.. ఇరాన్ ఇంటర్నేషనల్ పేర్కొంది. అత్యవసర సమయాల్లో ఇరాన్ కార్యనిర్వాహక వర్గంతో మసూద్ సమన్వయం చేస్తున్నారని తెలిపింది.

### ఇరాన్ కౌంటర్

అమెరికా హెచ్చరికకు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కమాండర్ జనరల్ మొహమ్మద్ పక్‌పూర్ కౌంటర్ ఇచ్చారు. ఇరాన్ సుప్రీం నాయకుడు ఖమేనీ ఆదేశాలను అమలు చేయడానికి ఇరాన్ దళాలు.. ట్రిగ్గర్‌పై వేలు పెట్టి, గతంలో కన్నా సిద్ధంగా ఉన్నాయన్నారు. కాగా, ఇరాన్‌పై ఎలాంటి దాడిని అయినా.. పూర్తి స్థాయి యుద్ధంగా పరిగణిస్తామని.. సాధ్యమైనంత కఠినమైన మార్గంలో స్పందిస్తామని ఆ దేశ సీనియర్ అధికారి ఓ మీడియా సంస్థతో చెప్పారు.

### 30,000 మంది మృతి!

వెయ్యి, రెండు వేలు కాదు.. ఏకంగా 30 వేల మంది నిరసనకారులను ఇరాన్ భద్రతాదళాలు ఊచకోశాయట. ఆ మృతదేహాలను తరలించేందుకు అంబులెన్స్‌లు సరిపోక, 18 చక్రాల ట్రక్కుల్లో తరలించారట. ఈ మేరకు ప్రముఖ పత్రిక 'టైమ్స్' సంచలనాత్మక కథనాన్ని ప్రచురించింది. వివరాల్లోకెళితే.. ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెల్లుబికిన నిరసనల్లో వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపింది. ఒక్క జనవరి 8, 9 తేదీల్లోనే ఇరాన్ వీధుల్లో చోటుచేసుకొన్న హింసాత్మక ఘటనల్లో దాదాపు 30 వేలమంది చనిపోయి ఉండవచ్చని స్థానిక ఆరోగ్యశాఖ అధికారుల సమాచారాన్ని గుర్తుచేస్తూ పేర్కొంది. భారీ సంఖ్యలో ప్రజలను ఇరాన్ భద్రతా దళాలు ఊచకోత కోశాయని వెల్లడించింది. ఆర్థిక సంక్షోభంతో ఇటీవల ఇరాన్‌లో ఆందోళనలు వెల్లువెత్తాయి. దేశవ్యాప్తంగా నాలుగు వేలకుపైగా ప్రదేశాల్లో నిరసనలు జరిగాయి. దీంతో ఆందోళనకారులపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపాయి. జనవరి 21న ప్రభుత్వ వర్గాలు ప్రకటించిన 3,117 కంటే మృతుల సంఖ్య చాలా ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది.



## శుభాన్షు శుక్లాకు అశోక చక్ర

**మొదటి పేజీ తరువాయి**

ప్రశాంత్ బాలకృష్ణ నాయర్.

శౌర్య చక్ర : లెఫ్టినెంట్ కల్నల్ ఘటగే ఆదిత్య శ్రీకుమార్, మేజర్ అన్షుల్ బాల్టూ, మేజర్ శివకాంత్ యాదవ్, మేజర్ వివేక్, మేజర్ లీషంగేతమ్ దీపక్ సింగ్, కెప్టెన్ యోగేందర్ సింగ్ ఠాకూర్, సుబేదార్ పీహెచ్ మోసెస్, లాన్స్ దఫాదర్ బల్దేవ్ చంద్(మరణానంతరం), రైఫిల్‌మన్ మంగ్లీమ్ సంగ్ వైపీ, రైఫిల్‌మన్ ధుర్బా జ్యోతి దత్తా, లెఫ్టినెంట్ కమండార్ దిల్నా కే, లెఫ్టినెంట్ కమాండర్ రూపా ఏ, అసిస్టెంట్ కమాండర్ వివిన్ విల్సన్.

యువసేన మెడల్ (గ్యాలంటరీ) : వింగ్ కమాండర్ శోభిత్ వ్యాస్, జూనియర్ వారంట్ ఆఫీసర్ కిర్పల్ సింగ్ సలారియా,

నావో సేన మెడల్ (గ్యాలంటరీ) : కమాండర్ నర్దీప్ సింగ్, లెఫ్టినెంట్ కమాండర్ రిషభ్ పుర్బియా, కమాండర్ రాజేశ్వర్ కుమార్ శర్మ, లెఫ్టినెంట్ కమాండర్ ప్రశాంత్ రాజ్, కమాండర్ హర్‌ప్రీత్ సింగ్, కెప్టెన్ పీయూష్ కటియార్.

## 'ఏబీఎన్ గెట్ అవుట్' అన్న బీఆర్ఎస్!

**మొదటి పేజీ తరువాయి**

అనడం కనీస పాత్రికేయ విలువలకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. డిబేట్‌లకు పిలిచిన అతిథి మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆంధ్రజ్యోతి ఛానల్‌ను బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తెలంగాణ వచ్చిన తొలినాళ్లలోనే రాష్ట్ర నాయకత్వం పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన చరిత్ర ఆంధ్రజ్యోతికి ఉన్నదని బీఆర్ఎస్ గుర్తుచేసింది. తదనంతర కాలంలో కూడా అనేకసార్లు బీఆర్ఎస్ నాయకుల మీద అసత్య కథనాలు ప్రచురించడం/ప్రసారం చేయడం ఆంధ్రజ్యోతి గ్రూ పదే పదే చేస్తున్నదని మండిపడింది. బీఆర్ఎస్ పట్ల, తెలంగాణ పట్ల ఆంధ్రజ్యోతి వైఖరి మారకపోవడం వల్ల ఇకపై బీఆర్ఎస్ నాయకులు ఎవరూ ఏబీఎన్ చానల్‌లో జరిగే చర్చల్లో పాల్గొనరాదని నిర్ణయించామని తెలిపింది. పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో కానీ, జిల్లా కార్యాలయాల్లో కానీ జరిగే పార్టీ సమావేశాలకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానల్ ప్రతినిధులను ఇకపై అనుమతించరాదని నిర్ణయించింది. తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని, విలువలను కాపాడాల్సిన మీడియా సంస్థలు ఈ తరహా తప్పుడు కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదని బీఆర్ఎస్ స్పష్టం చేసింది. ఇకపై కూడా ఇలాంటి తప్పుడు వార్తలు ప్రసారం చేస్తే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని పార్టీ హెచ్చరించింది.

## కాపాడలేకపోయారు!

**మొదటి పేజీ తరువాయి**

చిన్నారులు ఉన్నారు. ప్లాస్టిక్, కెమికల్స్ దహనమవ్వడంతో వెలువడిన దట్టమైన విషపూరిత పొగ కారణంగా ఊపిరి ఆడక వారు అక్కడిక్కడే కన్నుమూశారు. మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఇకపోతే ఈ ఫర్నిచర్ షాపు కింద రెండు సెల్లార్లు ఉన్నాయి. ఒక సెల్లార్‌ను గోడౌన్‌గా వినియోగిస్తుండగా మొదటి సెల్లార్‌లో షోరూమ్ కార్మికుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. శనివారం మధ్యాహ్నం 12:40 గంటల సమయంలో ఒక్కసారిగా గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. లోపల ఉన్న ఫైబర్, లెదర్, ఫర్నిచర్ పాలిష్ కెమికల్స్ కారణంగా మంటలు సెకన్ల వ్యవధిలో భవనం మొత్తాన్ని చుట్టేశాయి. ఈ సమయంలో సెల్లార్‌లోని గదిలో ఉన్న వాచ్‌మెన్ బీబీ అమ్మ (43), మరో కార్మికుడు యాదయ్య కుమారులు అఖిల్ (12), ప్రణీత్ (9) మంటల మధ్య చిక్కుకుపోయారు. వారి ఆర్తనాదాలు విన్నషోరూమ్ ఉద్యోగి మహ్మద్ ఇంతియాజ్ (27), అదే ఫర్నిచర్ షోరూంలో ఆటో డ్రైవర్‌గా పని చేసే సయ్యద్ హబీబ్ (40) వారిని రక్షించేందుకు సెల్లార్‌లోకి దూకి మంటల్లో చిక్కుకుపోయారు. అయితే కెమికల్స్ పొగతో ఊపిరాడక ఆ ఇద్దరు కూడా బయటకు రాలేకపోయారు.

### మృతుల కుటుంబాలకు 5 లక్షల పరిహారం

నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ మాల్‌లో శనివారం జరిగిన భారీ అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ ఘటనలో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ హరి చందనకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్నిమాపక నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకున్నట్లు తేలిందని, సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు ఆహుతి.. రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

## మేడారంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి

(మేడారం-ఈవార్తలు ప్రత్యేక ప్రతినిధి)

ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర. ఈ మేడారం మహాజాతరకు కోట్లాది మంది భక్తులు తరలివస్తుంటారు. ప్రఖ్యాతలు కీర్తి ప్రతిష్ట పొందిన మేడారం జాతరకు వచ్చే లక్షలాది భక్తుల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టింది. ఒకవైపు సురక్షిత మంచినీటిని అందించడం...ముమ్మర పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం, జంపన్న వాగులో నీరు కలుషితం కాకుండా చర్యలుచేపట్టడంతో పాటు పెద్ద ఎత్తున వైద్య సదుపాయాలను కల్పించింది. మేడారం జాతర ప్రధాన వేదిక సమీపంలో టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం, 30 ప్రాంతాల్లో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. మట్టుత్తం జాతరలో ఏవిధమైన ఇబ్బందులు కలుగకండా ఉండేందుకు 5192 మంది మెడికల్, పారా మెడికల్ సిబ్బందిని వైద్యఆరోగ్యశాఖ రంగంలోకి దించింది. జాతర సమయంలో



24 గంటలు వైద్య సేవలందించేందుకు గాను 649 వైద్యాధికారులు, 154 మంది ఆయుష్ వైద్యాధికారులు, 673 నర్సింగ్ అధికారులు, 1905 ఆశ వర్కర్లు, 1111 పారామెడికల్ సిబ్బంది, 331 సూపర్వైజరి స్టాఫ్, 700 ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. జాతర ముగిసిన అనంతరం కూడా స్థానిక గిరిజనులకు ఏవిధమైన ఆరోగ్య సమస్యలు కలుగకుండా 10 మెడికల్ క్యాంప్‌లు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. వీటితోపాటు, మేడారం చుట్టూ పక్కలా ఉన్న ఏటూరు నాగారం, ములుగు, పస్రా, గోవిందా రావు పేట, మంగపేట సి.ఎస్.సి. ఆసుపత్రులను పటిష్ఠపరిచారు. మేడారం వచ్చే భక్తులు విధిగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఈ జంపన్న వాగులో ప్రమాదవశాత్తూ పడి ప్రమాదాలకు గురు కాకుండా ఉండేందుకు జంపన్న వాగు పొడుగునా సురక్షితులైన స్విమ్మర్లు, సింగరేణి, ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని మొత్తం 325 మందిని నియమించారు. వీరిలో మత్స్య శాఖ ద్వారా 210 స్విమ్మర్లు, 12 మంది సింగరేణి రెస్క్యూ టీమ్ సభ్యులు, 100 మంది ఎస్.డీ.ఆర్.ఎఫ్ టీమ్ సభ్యులున్నారు.వీరందరికీ లైఫ్ జాకెట్లు, ప్రత్యేక టీ షర్ట్స్, సెర్చ్ లైట్స్, లైఫ్ సేవింగ్ పరికరాలు అందచేశారు. జాతర మొత్తం ప్రాంగణంలో ఏవిధమైన అగ్నిప్రమాదాలు జరుగకుండా రాష్ట్ర అగ్నిమాపక శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. 15 ఫైర్ బ్రిగేడ్స్, 12 మిస్ట్ బుల్లెట్స్, రెండు ఫైర్ ఇంజన్లను జాతర ప్రాంగణంలో మోహరించారు. మొత్తం 268 ఫైర్ సిబ్బంది విధుల్లో ఉంటారు.



## కేటీఆర్.. పిట్ట బెదిరింపులకు భయపడ

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేశాడు. మరి ఇజ్జత్ దావా వేస్తే కేసీఆర్ ఎక్కడ ఉంటాడు? యువతకు ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేశావు. మరి ఇజ్జత్ దావా వేస్తే నీ అయ్య నువ్వు ఎక్కడ ఉంటావ్ అని కేంద్రమంత్రి బండి సంజయ్ నిలదీశారు. రుణమాఫీ అన్నావు అది కూడా సక్రమంగా చేయలేదు. ఇజ్జత్ దావా వేస్తే ఎక్కడ ఉంటావు. డబుల్ బెడ్ రూమ్ మోసం చేశావు. ఎట్ట బెదిరిస్తే బెదిరిపోయే వ్యక్తి బండి సంజయ్ కాదు అని స్పష్టం చేశారు.

## క్వాలిటీ కేరాఫ్ భారత్!

న్యూఢిల్లీ: జనవరి 25న జరుపుకునే 'జాతీయ ఓటర్ల దినోత్సవం' ప్రాముఖ్యతను వివరిస్తూ, భారత ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు కీలక పాత్ర పోషిస్తారని, ఓటరే ప్రజాస్వామ్యానికి ఆత్మ వంటివారని మోదీ అభివర్ణించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రధాని చెప్పారు. ముఖ్యంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైనా యువతీయువకులు మొదటిసారి ఓటు వేస్తున్నప్పుడు, వారు ఇరుగుపొరుగు వారితో కలసి స్వీట్లు పంచుకోవాలని పిలుపునిచ్చారు. 2016 జనవరిలో యువత కోసం 'స్టార్టప్ ఇండియా' ప్రయాణాన్ని ప్రారంభించినట్లు ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. నాడు చిన్నదిగా మొదలైన ఆ ప్రయత్నం, నేడు భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా తీర్చిదిద్దిందని ప్రధాని పేర్కొన్నారు. ఏఐ (ఏఐ), అంతరిక్షం, అణుశక్తి, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ తదితర అత్యాధునిక



రంగాల్లో భారతీయ స్టార్టప్‌లు సత్తా చాటుతున్నాయని అన్నారు. ఈ ప్రగతిలో యువత ఎంపికలు, ఆవిష్కరణలే కీలకమని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులంటేనే 'అత్యుత్తమ నాణ్యత' అనే గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. దేశంలోని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సెల్యూట్ చేస్తూ, నవకల్పనలతో పాటు బలమైన ప్రజాస్వామ్య భాగస్వామ్యం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

## మూడ్రోజుల్లో పుర నగారా!

**మొదటి పేజీ తరువాయి**

పార్టీకి అనుకూలంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే పదేళ్ల కాలం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నిజామాబాద్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ప్రకటించారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉంటుందని, గ్రౌండ్ లెవల్ సర్వేల ఆధారంగా ఎవరికి ప్రజాదరణ ఉందో వారికే అవకాశం ఇస్తామని చెప్పారు. టికెట్ల కోసం ప్రలోభాలకు గురికావద్దని.. ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని పార్టీ శ్రేణులకు సూచించారు. మతాల పేరుతో ఓట్లు అడిగే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది కాదని.. అభివృద్ధి ఆధారంగానే తాము ప్రజల ముందుకు వెళ్తామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీజేపీ నాయకులు అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజల మధ్య విషం నింపుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ ఎంత దూరమో.. మజ్లిస్ పార్టీ కూడా అంతే దూరమని ఆయన రాజకీయ వైఖరిని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధిని విస్మరించి దేవుడి పేరుతో రాజకీయం చేసే వారికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెబుతామని నాయకులు పేర్కొన్నారు. నిజామాబాద్ అభివృద్ధి కోసం 'మన నిజామాబాద్ - మన అభివృద్ధి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు వివరించారు.



# మేఘాకృష్ణారెడ్డికి 25 వేల కోట్ల కాంట్రాక్ట్

## చిన్న చేప కోసం బీఆర్ఎస్ ఆరాటం.. తిమింగలాన్ని వదిలేసింది.. కల్వకుంట్ల కవిత విమర్శలు

హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): మేఘా కృష్ణారెడ్డికి రూ.25 వేల కోట్ల నైనీ టెండర్ల కాంట్రాక్ట్ ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నదని.. మేఘా అనే తిమింగలాన్ని రక్షించేందుకు బీఆర్ఎస్ చిన్న చేప చుట్టూ సింగరేణి టెండర్ల వ్యవహారాన్ని తిప్పుతున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్ట్‌ల విషయంలో సుజన్‌రెడ్డి చిన్న చేప అని.. పెద్ద కాంట్రాక్టర్‌ను కాపాడేందుకు గుంటనక్క ప్రయత్నం చేస్తున్నదని పేర్కొన్నారు. గుంటనక్క, నమస్తే తెలంగాణ, టీ న్యూస్, కేటీఆర్ కలిసి చిన్న చేపను పెద్దగా చూపి పెద్ద చేపను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సుజన్‌రెడ్డి అనే వ్యక్తికి వచ్చింది కేవలం రూ.250 కోట్ల కాంట్రాక్ట్ మాత్రమేనని.. ఆయన సీఎం బావమరిది అని ఆయనను పెద్దగా చేసి చూపెట్టి.. రూ.25వేల కోట్ల కాంట్రాక్ట్ చేపట్టే మేఘా కృష్ణారెడ్డి గురించి మాట్లాడటం లేదని పేర్కొన్నారు. అసలు సుజన్‌రెడ్డికి కాంట్రాక్ట్‌లు ఇచ్చిందే గుంటనక్క అని.. అప్పుడు సీఎం బావమరిది అని వీళ్లకు తెలియదా అని ప్రశ్నించారు. సైట్ విజిట్ నిబంధన కారణంగా కొంతమందికి అవకాశాలు దెబ్బతింటాయని.. కానీ, గుంటనక్క సాయిల్ ఎక్స్‌వేషన్ పేరుతో మేఘా కృష్ణారెడ్డి సంస్థ అనుభవం ఉందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తద్వారా రూ. 25 వేల కోట్ల కాంట్రాక్ట్ ను పెద్ద చేపకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

### గుంటనక్కను గుడ్డిగా ఫాలో అవుతున్న కేటీఆర్

కార్మికులకు కష్టం వస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోవటం లేదని కవిత ఆరోపించారు. సింగరేణి విషయంలో బీఆర్ఎస్ తప్పులే చేయనట్లు మాట్లాడటం విచిత్రంగా ఉన్నదని తెలిపారు. గుంటనక్క ప్రెస్ మీట్‌ను గుడ్డిగా ఫాలో అయి కేటీఆర్ గుంతలో పడ్డారని ఆరోపించారు. చానెల్‌లో కథనం తర్వాత ఆ కథనం బ్యాక్ గ్రౌండ్ అంటూ ఇంకొక పేపర్‌లో కథనం వచ్చిందని.. దాని ఆధారంగా భట్టి విక్రమార్క ప్రెస్ మీట్ పెట్టారని పేర్కొన్నారు. భట్టి ప్రెస్‌మీట్ పెట్టగానే గుంటనక్క కూడా ప్రెస్‌మీట్ పెట్టినట్లు ఎద్దేవా చేశారు. గుంటనక్క ప్రెస్‌మీట్‌ను గుడ్డిగా ఫాలో అయి కేటీఆర్ ఒక ప్రెస్ మీట్ పెట్టారని ఆరోపించారు. రెండేళ్లుగా తాము కార్మికుల సమస్యలపై ఎన్నిసార్లు మాట్లాడినా భట్టి స్పందించలేదని.. కార్మికులకు వంద అన్యాయాలు జరిగినా బీఆర్ఎస్ మాట్లాడలేదని అన్నారు. కానీ.. ఒక తిమింగళం లాంటి కాంట్రాక్టర్‌కు అన్యాయం జరిగితే ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. 2015లోనే మనకు నైనీ ముందుగా అలాట్ అయ్యిందని.. 2021లో అదానీ 44 శాతం ఎక్సెస్‌గా టెండర్ వేస్తే ఆయనకు కాంట్రాక్ట్ ఇవ్వలేదని వెల్లడించారు. మధ్యలో సింగరేణి వేరే కంపెనీ వాళ్లకు మట్టి తీసే టెండర్ ఇచ్చిందని.. దానికి డీజిల్ ఖర్చులతో సహా ఇచ్చారని.. కానీ గుంటనక్క అబద్ధం చెప్పారని ఆరోపించారు. కేటీఆర్ ఏ విషయమైనా అధ్యయనం చేసి మాట్లాడుతారని అనుకునేదాన్నని.. కానీ, ఆయన మాట్లాడుతుంటే దారుణం అనిపించిందని ఎద్దేవా చేశారు. అసలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్సెస్ టెండర్లు ఇవ్వలేదని అన్నారని.. కానీ చాలా టెండర్లను 36,16,7,8 శాతం ఎక్సెస్‌కు ఇచ్చారని స్పష్టం చేశారు. హరీశ్‌రావు దళిత కమ్యూనిటీని అవమానపరిచేలా భట్టి విక్రమార్కకు లేఖ రాయను అంటున్నారని.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లెటర్ రాస్తారంటా అని పేర్కొన్నారు. సింగరేణిలో కాంగ్రెస్ వాటాలు తేలలేదని గుంటనక్క అంటున్నారని.. కానీ అసలు గుంటనక్క వాటాలు తేలకపోవటంతోనే అలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పైగా 2014 నుంచి విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నారని.. అంటే బీఆర్ఎస్ ప్రభుత్వంపైనే విచారణ చేయమని అడుగుతున్నారని వెల్లడించారు. పాపం కేటీఆర్ కూడా అదే ట్రాప్‌లో పడి అదేవిధంగా డిమాండ్ చేస్తున్నారని.. బీఆర్ఎస్‌లోనే ఉంటూ కేసీఆర్‌కి గుంటనక్క ద్రోహం చేస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలోనే సింగరేణికి రూ.25 వేల కోట్ల అప్పు పెట్టారని.. కాంగ్రెస్ వచ్చాక అది రూ.50 వేల కోట్లు అయ్యిందని అన్నారు. దీంతో సింగరేణి సంస్థ జీతాల కోసం కూడా అప్పు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. నైనీ టెండర్లు రద్దు చేసినట్లే.. ఎండీవో విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



### మహిళల వైఖరి ఇదేనా

సింగరేణి విషయంలో బీఆర్ఎస్ డొల్లతనాన్ని తాము గమనిస్తున్నామని చెప్పారు. కేటీఆర్‌పై కథనం వస్తే ఒక నీతి దళిత మహిళపై కథనం వస్తే ఒక నీతా అని నిలదీశారు. రాష్ట్రంలో ఇప్పుడు దారుణమైన ట్రెండ్ స్టార్ట్ అయ్యిందని.. మోస్ట్ అన్ పాపులర్ యూట్యూబ్ ఛానెల్‌లో కథనాలు వేసినట్లు శాటిలైట్ చానెల్‌లో వేస్తున్నారని ఆరోపించారు. దళిత ఆడబిడ్డల మీద అలాంటి కథనాలు వేయటంపై తాము ఎంతో బాధపడ్డామన్నారు. గతంలో లైన్ అతిక్రమించిన యూట్యూబ్ చానెల్ వాళ్లను బీఆర్ఎస్ ప్రభుత్వం అరెస్ట్ చేసిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి లైన్ అతిక్రమించిన శాటిలైట్ చానెల్ ప్రతినిధులను కూడా అరెస్ట్ చేసిందని చెప్పారు. అయితే.. జర్నలిస్టులను అరెస్ట్ చేసిన తీరును తాము ఖండిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని బీఆర్ఎస్ పార్టీ జర్నలిస్టులకు సపోర్ట్‌గా నిలిచిందని.. కానీ కేటీఆర్ మీద ఇలాంటే కథనాలే వస్తే ఆయన అనుచరులు ఒక చానెల్‌పై దాడి చేశారని పేర్కొన్నారు. అక్కడ మహిళపై కథనాలు వేస్తే దాడి.. ఇక్కడ మహిళలపై కథనాలు వస్తే జర్నలిస్టులకు సపోర్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. మహిళల విషయంలో ఇదేనా మీ వైఖరి అని కేటీఆర్‌ను ప్రశ్నించారు.

### మహేశ్‌గౌడ్‌కు నేషనల్ కన్వీనర్ పదవిస్తాం

ఏ చానెల్‌ను బ్యాన్ చేయడమేంటో కానీ త్వరలోనే ప్రజలు బీఆర్ఎస్‌ను బ్యాన్ చేస్తారని కవిత అన్నారు. అలాగే.. 'నేను కాంగ్రెస్‌కు వస్తానంటే మహేశ్‌కుమార్‌గౌడ్ వద్దన్నానంటూ చెబుతున్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో లూజింగ్ పార్టీ. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో గెలిచే పార్టీయే జాగృతి పార్టీ. మా పార్టీ కోసం మేము దూందాంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాం. మహేశ్‌గౌడ్‌కు ఉన్న ఎక్స్‌పీరియన్స్ కారణంగా ఆయనకే మేము నేషనల్ కన్వీనర్ పదవి ఇస్తాం. నేను కాంగ్రెస్‌లోకి వస్తనని ఆయనకు కల వచ్చిందేమో.. ఏదైనా బొట్టు పెట్టించుకోని ఎవరికైనా చూపించుకోవాలి' అని హితవు పలికారు. తన వ్యక్తిత్వాన్ని బద్నాం చేసేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని.. తాము చాలా సీరియస్‌గా ప్రజల కోసం పనిచేసే పొలిటికల్ పార్టీగా వస్తున్నామని వెల్లడించారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ జోక్ అయిపోయిందని.. రెండేళ్లుగా సీరియల్‌గా సాగదీస్తున్నారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వారికి నోటీసులు ఇస్తున్నారా బాధితులకు నోటీసులు ఇస్తున్నారా అర్థం కావటం లేదన్నారు. మున్సిపల్ ఎన్నికల కోసమే ప్రభుత్వం ఈ డ్రామా చేస్తున్నారని ఆరోపించారు.

# ఓటుతోనే ప్రజాస్వామ్యం బలోపేతం

**గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): బాధ్యతతో, అవగాహనతో ఓటు హక్కును వినియోగించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలు బలంగా నిలుస్తాయని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ఏడాది థీమ్ "నా భారత్ -- నా ఓటు" పౌరులే భారత ప్రజాస్వామ్యానికి కేంద్రబిందువని స్పష్టంగా తెలియజేస్తోందని గవర్నర్ పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం స్థాపనను గుర్తుచేసుకుంటూ ప్రతి ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం భారత ఎన్నికల సంఘానికి కల్పించిన స్వతంత్రత, నిష్పక్షపాతత్వమే స్వేచ్ఛాయుత, న్యాయసమ్మత ఎన్నికలకు పునాది అని గవర్నర్ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం నిలవదని చెప్పారు. తెలంగాణలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, అర్హులైన ఓటర్లకు హోమ్ ఓటింగ్, ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా ఎన్నికలు మరింత సమగ్రంగా మారాయని ప్రశంసించారు. జూబ్లీహిల్స్ (61) అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను డ్రోన్ నిఘా, పోలీసు సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించిన తీరును అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుధర్శన్ రెడ్డి రాష్ట్రంలో ప్రస్తుతం 33 జిల్లాల్లోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 3.39 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందుకోసం 35,895 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లలో 1.68 కోట్ల మంది పురుషులు, 1.70 కోట్ల మంది మహిళలు, 2,890 మంది ట్రాన్స్‌జెండర్‌లు ఉన్నారని, గత జాతీయ ఓటర్ల దినోత్సవం నుంచి ఇప్పటివరకు సుమారు 3.93 లక్షల మంది కొత్త ఓటర్లు జాబితాలో చేరినట్లు వెల్లడించారు. యువ ఓటర్లు, సీనియర్ సిటిజన్ల నమోదు గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఓటరు జాబితా సవరణ లక్ష్యం నిజమైన ఓటర్ల తొలగింపు కాదని, ద్వంద్వ, అనర్హ నమోదుల తొలగింపేనని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులకు గౌరవ వేతనం పెంపు, ఏడాదికి నాలుగు అర్హత తేదీలు, ఈసినెట్ ద్వారా ఆన్‌లైన్ సేవలు వంటి ఎన్నికల సంఘ సంస్కరణలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, డిప్యూటీ సీఈవో హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గిగ్ వర్కర్ల సమ్మె

న్యూఢిల్లీ: గిగ్ వర్కర్లు మరోసారి దేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ సర్వీస్ వర్కర్స్ యూనియన్ సోమవారం నుంచి దేశవ్యాప్త ఆన్‌లైన్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మెలో భాగంగా గిగ్ వర్కర్లు స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, జెప్టో వంటి యాప్‌లను ఆఫ్ చేసి సమ్మెలో పాల్గొననున్నారు. అలాగే ఫిబ్రవరి 3న దేశవ్యాప్తంగా రోడ్లపై ఫిజికల్ ప్రొటెస్ట్‌లు కూడా నిర్వహించనున్నారు. మెరుగైన వేతనాలు, సరైన ఇన్సెంటివ్స్, హెల్త్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ కవర్, పెన్షన్, వంటి సామాజిక భద్రత, 10 నిమిషాల డెలివరీ మోడల్‌ను పూర్తిగా రద్దు చేయడం, అన్యాయంగా ఐడీలు బ్లాక్ చేయడం, పోలీస్ వేధింపులు ముగించడం వంటి డిమాండ్లతో ఈ సమ్మె చేస్తున్నారు. జనవరి 26 నుంచి డెలివరీలు ఆలస్యమయ్యే అవకాశం ఉందని యూనియన్ తెలిపింది. కాగా గత డిసెంబర్ 31న సమ్మెకు పిలుపునివ్వగా.. కొన్ని ఇన్సెంటివ్స్ పెరిగాయని, అయినప్పటికీ సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని పేర్కొంది. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ కూడా ఈ సమ్మెకు మద్దతు ఇస్తోంది.

# రాష్ట్రంలో పెరిగిన చలి

హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): రాష్ట్రంలో వాతావరణం వేగంగా మారుతోంది. గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత స్వల్పంగా పెరిగినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా ఉదయం, రాత్రి సమయాల్లో పొగమంచు ప్రభావం అధికంగా ఉంటోంది, దీనివల్ల వాహనదారులు ప్రయాణాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో అత్యంత తక్కువ ఉష్ణోగ్రత కుమరం భీం జిల్లా సిర్పూర్‌లో 9.8 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఇంకా సంగారెడ్డి జిల్లా కోహీర్ లో 9.8, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో 9.7, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఉప్పల్ లో 10 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ఎత్తులో ఆగ్నేయ, తూర్పు గాలులు వీస్తుండటమే ఈ చలి తీవ్రత పెరగడానికి ప్రధాన కారణమని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. రాబోయే మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం సూచించింది. తూర్పు నుంచి వీస్తున్న గాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో గాలుల్లో తేమ శాతం పెరగడం వల్ల ఉదయం వేళల్లో అక్కడక్కడా పొగమంచు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

## కబ్జాలకు పాల్పడేవారిని వదిలిపెట్టం: రంగనాథ్

హైదరదాబాద్, జనవరి 25 (ఈవార్తలు): చెరువుల పరిరక్షణలో హైడ్రా మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ స్పష్టం చేశారు. ఆక్రమణలను అడ్డుకోవటమే కాదు వాటిని ఆరోగ్యకరమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామన్నారు. చెరువులు ఇకపై పిల్లలకు యువతకు పెద్దల ఆరోగ్యానికి క్రీడలకు ఆలవాలంగా మారుస్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, చెరువుల అక్రమణల తొలగింపులు హైడ్రా ఇక ముందు కూడా దూకుడుగానే ముందుకు పోతుందని అన్నారు పేదల ఇళ్లను హైడ్రా కూల్చదని అదే సమయంలో పేదలను ముందు పెట్టి ఆక్రమణలు చేసే పెద్దలను వదిలిపెట్టే సమస్య లేదని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్ లో రెడ్ హిల్స్ లో హరిత చైతన్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి మాజీ ఉద్యోగుల సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల్లో ఆక్రమణలు తొలగింపు ఒకటే తమ లక్ష్యం కాదని విషతుల్యంగా మారిన చెరువులను శుభ్రపరుస్తున్నామని, తద్వారా గుర్రపు డెక్క వంటి చెట్లు మొలవకుండా శుభ్రమైన నీరు చెరువులో ఉండే విధంగా చూస్తున్నామన్నారు. అంతేకాక చెరువుల చుట్టూ ఉన్న ప్రాంతాన్ని వాకింగ్ ట్రాక్లుగా చిన్న పిల్లలు యువత ఆడుకునే క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

# టీజీ పద్మ గ్రహీతలకు కేటీఆర్ శుభాకాంక్షలు

**పురస్కారాలు రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తాయని వెల్లడి**

హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గానూ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాల్లో తెలంగాణకు చెందిన ఏడుగురు ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు లభించడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 131 మందికి పురస్కారాలు ప్రకటించగా, అందులో తెలంగాణ నుంచి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి సముచిత స్థానం దక్కడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... సైన్స్, వైద్యం, కళలు, పశుసంవర్ధక వంటి భిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో చంద్రమౌళి గడ్డమానుగు, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్, కుమారస్వామి తంగరాజ్‌లకు; వైద్య రంగంలో డాక్టర్ గూడూరు వెంకట్ రావు, డాక్టర్ పాలకొండ విజయ్ ఆనంద్ రెడ్డిలకు, కళల విభాగంలో కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మశ్రీలు దక్కాయని గుర్తుచేశారు. పశుసంవర్ధక రంగంలో విశేష సేవలు అందించిన మామిడి రామారెడ్డికి మరణానంతరం ఈ పురస్కారం ప్రకటించడం ఆయన నిస్వార్థ సేవకు దక్కిన నిజమైన గౌరవమని అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో నిశ్శబ్దంగా సమాజం కోసం పనిచేసే వారిని గుర్తించి గౌరవించడం అభినందనీయమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పురస్కారాలు కేవలం వ్యక్తులకు దక్కిన గౌరవంగానే కాకుండా, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయని ఆకాంక్షించారు. తెలంగాణ గడ్డపై పుట్టిన ప్రతిభావంతులు తమ తమ రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశ కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



# సింగరేణి స్కామ్‌లో రేవంత్ సూత్రధారి

**ఆయన బావమరిది లబ్ధిదారుడు**

**మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపణలు**

హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు. జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు.



అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్‌ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని, సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.

సైట్ విజిట్ రూల్ పెట్టిన టెండర్లన్నీ రద్దు చేయాలి

బొగ్గు గనుల టెండర్లలో అక్రమాలను తాము బయటపెట్టడంతో ప్రభుత్వం నైనీ టెండర్లను రద్దు చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆరోపించారు. అయితే, ఈ బొగ్గు కుంభకోణం బయటపెట్టినందుకు తమపై కక్షగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం బురద జల్లుతోందని ఆయన ఆరోపించారు. 2018 నుంచే టెండర్ల ఖరారుకు సైట్ విజిట్ నిబంధన ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క తన నలభై ఏళ్ల రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బొగ్గు స్కామ్ నుంచి రేవంత్ రెడ్డిని బయటపడేసేందుకు ప్రయత్నించారని విమర్శించారు. నిజానికి 2025 మేలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన వచ్చిందని హరీశ్ రావు చెప్పారు. ఈ నిబంధన వల్ల లబ్ది పొందిన మొదటి వ్యక్తి సృజన్ రెడ్డి అని చెప్పారు. సృజన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ బంధువు కావడంతో టెండర్లలో ఎలాంటి స్కామ్ జరగలేదంటూ భట్టి విక్రమార్క ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఎలాంటి స్కాం జరగనప్పుడు నైనీ టెండర్లు ఎందుకు రద్దు చేశారని హరీశ్ రావు ప్రభుత్వాన్ని నిలదీశారు. నైనీ టెండర్లు మాత్రమే కాదు.. సైట్ విజిట్ విధానం అమలు చేసిన టెండర్లన్నీ రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఇప్ప పువ్వు లడ్డూ.. మేడారం స్పెషల్


జాతరలో భక్తులకు అందుబాటులో

ఇప్పటి వరకు రూ.3 లక్షల వ్యాపారం

మేడారం పరిసరాలలో 10 స్టాల్స్ ఏర్పాటు

మార్కెట్ లో మంచి డిమాండ్

మేడారం, జనవరి 25 (ఈవార్తలు): ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళా గా పేరు ప్రఖ్యాతలు కీర్తి ప్రతిష్ట పొందిన మేడారం మహా జాతరలో మొట్టమొదటిసారిగా ప్రత్యేకంగా గిరిజన మహిళ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో తయారుచేసిన అత్యంత పోషకాలు కలిగిన ఇప్పపువ్వు లడ్డు మేడారం వచ్చే భక్తులకు అందుబాటులో ఉంది. ఇప్పపువ్వు లడ్డు తినడం ద్వారా అధిక ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు చెప్తున్నారు. జీర్ణ క్రియ మెరుగుపడడం రోగ నిరోధక శక్తిని పెంచడం గుండె కొలెస్ట్రాల్ తగ్గించడం అధిక శక్తిని పొందడం బరువు నియంత్రణ తో పాటు డయాబెటిస్ తగ్గించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్తున్నారు పూర్వకాలంలో ఆదివాసి గిరిజనులు ఇప్పపువ్వును అనేక వ్యాధులకు ముందుగా ఉపయోగించేవారు అని ఇప్పటికీ గుత్తి కోయ గూడాలలో వారి పిల్లలకు ఇప్పపువ్వు కుడుములు లడ్డూలు తినిపియడం ద్వారా పిల్లలు పౌష్టికంగా బలంగా ఉంటారని గిరిజనులు చెప్తున్నారు. గర్భిణీ స్త్రీలు ఇప్పప్పు లడ్డు తినడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని కూడా చెప్తున్నారు. ఇందులో ఉండే ఫైబర్ విటమిన్లు ఖనిజాలు పోషకాలు గర్భిణీ స్త్రీలకు ఎంతగానో మేలు చేస్తుందని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా జన్మిస్తారని చెప్తున్నారు. గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది దానిలో భాగంగానే ఇప్పపువ్వు లడ్డు తయారీ ద్వారా గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. తెలంగాణ సమగ్ర జీవనోపాధి కార్యక్రమం ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా 12 మంది గిరిజన మహిళలతో ప్రత్యేకంగా సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటుచేసి వీరికి రాష్ట్ర గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి గ్రామంలో ఉట్నూర్ ఐటిడిఏ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఇప్పపువ్వు లడ్డు తయారీ మరియు క్రయ విక్రయాల గురించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శిక్షణ అందించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామం లో ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్ ను ప్రారంభించడం జరిగింది. ఈసం మంగవేణి, ఇర్ప మంజుల , ఇర్ప మౌనిక,ఈసం సాంబలక్ష్మి, ఈసం వరలక్ష్మి వీరి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటు చేసి ఎంఎస్ఎంఈ లో రిజిస్ట్రేషన్ చేసి ప్రత్యేకంగా ఫుడ్ లైసెన్స్ కూడా తీసుకోవడం జరిగింది. కన్నేపల్లి గ్రామం నుంచి చెరుప నాగమణి, గొండి అనురాధ, గొండి మాణిక్యం, గొండి స్వరూప వీరి ఆధ్వర్యంలో సార్ వాళ్ళ అమ్మ ఫుడ్ ప్రొడక్ట్స్ కూడా ఫుడ్



లైసెన్స్ పొందారు. మేడారం మహా జాతర వేదికగా జనవరి 13వ తేదీన ఇప్పపువ్వు లడ్డు స్టాల్స్ లను స్థానిక మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించింది.ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారుగా 3 లక్షల రూపాయల వ్యాపారం జరిగిందని నిర్వాహకులు చెప్తున్నారు.ప్రారంభించిన నాటి నుంచి భక్తుల నుంచి ఇప్ప పువ్వు లడ్డుకు మంచి ఆదరణ లభించడంతోపాటు మార్కెట్లో మంచి డిమాండ్ కూడా నెలకొంది. 18వ తేదీన జరిగిన మంత్రుల క్యాబినెట్ సమావేశంలో ఇప్పపువ్వు లడ్డులను పంపిణీ చేశారు. మేడారం వచ్చే భక్తులకు జాతర పరిసరాలలో పది స్టాల్స్ ఏర్పాటు చేశామని ఒక బాక్స్ లో 250 గ్రాములతో 150 రూపాయలకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.

# బీజేపీలోకి కేఎల్ గ్రూప్ చైర్మన్ కొండా లక్ష్మణ్



హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): జగిత్యాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కేఎల్ గ్రూప్ చైర్మన్ కొండా లక్ష్మణ్ బీజేపీలో చేరారు. ఎంపీ అర్వింద్ సమక్షంలో హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఆధ్వర్యంలో ఆయన కమలం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో జగిత్యాల పట్టణంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# మున్నూరుకాపుల 2026 డైరీ ఆవిష్కరణ



సికింద్రాబాద్, జనవరి 25 (ఈవార్తలు): మున్నూరుకాపు సంఘం తెలంగాణ 2026 డైరీని సికింద్రాబాద్‌లోని శ్రీరాజరాజేశ్వరి గార్డెన్స్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నేత పోగుల నవీన్ కుమార్ పటేల్.. రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తంరావు పటేల్, డైరీ ఆవిష్కరణ కమిటీ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్‌ను కలిసి నూతన సంవత్సర, డైరీ ఆవిష్కరణ శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా పోటీ చేయనున్న నేపథ్యంలో సహాయసహకారాలు అందించాలని కోరినట్లు పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామిక, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ దేశంగా భారత దేశం ప్రగతి పథంలో దూసుకెళ్లాలని... అందుకు ఆధారమైన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ దేశ ప్రజలందరికీ పండుగ వంటిదని సీఎం పేర్కొన్నారు. జాతీయోద్యమ నాయకులు, రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షలకు అనుగుణంగా అనేక అభివృద్ధి, సంక్షేమ, ప్రజాహిత కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం తెలియజేశారు.



## తిరుమలలో రథసప్తమి వైభవం

**సప్తవాహనాలపై మలయప్ప స్వామి**

తిరుమల, జనవరి 25 (ఈవార్తలు): తిరుమల క్షేత్రంలో రథసప్తమి మహోత్సవం కన్నుల పండువగా జరుగుతోంది. సూర్య జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ వేడుకను "ఒకేరోజు బ్రహ్మోత్సవం"గా అభివర్ణిస్తారు. ఈ ఉత్సవంలో భాగంగా శ్రీమలయప్ప స్వామివారు సూర్యోదయం నుంచి చంద్రోదయం వరకు ఏడు ప్రధాన వాహనాలపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారు. తెల్లవారుజామున మూలవిరాట్టుకు కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం, ఉదయం 5:30 గంటలకు మలయప్ప స్వామిని వాహన మండపానికి తీసుకొచ్చారు. అక్కడ ప్రత్యేక పూజల తర్వాత, సూర్యోదయానికి ముందే సర్కారు హారతితో వాహనసేవ ప్రారంభమైంది. తొలి సేవగా సూర్యప్రభ వాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించారు. దీని తర్వాత చిన్నశేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై ఊరేగింపు కొనసాగుతుంది. రాత్రి చంద్రప్రభ వాహన సేవతో ఈ మహోత్సవం ముగుస్తుంది. రథసప్తమి నేపథ్యంలో ఆలయ మహాద్వారం నుంచి స్వామివారి సన్నిధి వరకు తిరుమాడ వీధులను శోభాయమానంగా అలంకరించారు. ఇందుకోసం సుమారు 10 టన్నుల సంప్రదాయ పుష్పాలు, రంగురంగుల విద్యుత్ దీపాలను వినియోగించారు. స్వామివారి వాహన సేవలను వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో తిరుమాడ వీధులు కిటకిటలాడుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది.

## నటి మాధవీలతపై సాయి భక్తుల ఫిర్యాదు

విజయవాడ, జనవరి 25 (ఈవార్తలు): సినీనటి, ఏపీ బీజేపీ నేత మాధవిలతపై షిరిడి సాయి భక్తుల ఐక్య వేదిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు ఐక్య వేదిక ఫిర్యాదు చేసింది. సాయి బాబాపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చర్యలు తీసుకోవాలని ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ అంశంపై రామచందర్ రావు స్పందిస్తూ.. షిరిడి సాయి బాబాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, భక్తుల మనోభావాలు దెబ్బతీయడం తగదని అన్నారు. ఆమె సాయి బాబాపై చేసిన వ్యాఖ్యలకు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మాధవిలత తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే భక్తుల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలని, ఇలాంటి వ్యాఖ్యలకు బీజేపీ మద్దతు ఉండదని, పార్టీ ఏకీభవించదని స్పష్టంగా తెలిపారు. ఇదే సందర్భంగా షిరిడి సాయి బాబాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ఐక్య వేదిక హెచ్చరికలు జారీ చేసింది. వేదిక అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ మాట్లాడుతూ.. సాయి బాబాపై లేనిపోని మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు. సాయి బాబాపై జరుగుతున్న దుష్ప్రచారం సరైంది కాదని, సాయి బాబా ఆలయంలో జరిగేవన్నీ హిందూ సంప్రదాయ పూజలేనని, ఇతర పూజలు కాదని స్పష్టం చేశారు. హిందువులను విడదీసే కుట్రలు చేయొద్దని, సాయి బాబాను, ఆయన భక్తులను హేళన చేయవద్దని కోరారు. హిందూ ధర్మాన్ని కూల్చే ప్రయత్నాలు తగవని హెచ్చరించారు. హిందూ సమాజాన్ని చీల్చేందుకు కొంత మందికి నిధులు అందుతున్నాయా అంటూ ప్రశ్నించారు. సాయి భక్తులు సహనంతో ఉన్నారని, ఆ సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు. కట్టర్ హిందువులు సాయి భక్తులేనని స్పష్టం చేశారు. సాయి బాబాను హేళన చేసిన ఘటనల్లో ఇప్పటికే 14 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. మాధవిలత, భరత్ వర్ష, లలిత్ కుమార్‌లు ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్నారని ఆరోపించారు. ఈ అంశంపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. ప్రస్తుతం సహనంతో ఉన్నామని, రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయవద్దని సాయి భక్తుల ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది.

# వికసించిన తెలుగు పద్మాలు!

## కుమారస్వామి తంగరాజ్, రాంరెడ్డికి పద్మశ్రీ.. పరిశోధన రంగాల్లో ఇరువురికి పురస్కారం

హైదరాబాద్, జనవరి 25 (ఈవార్తలు): గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను (2026) ప్రకటించింది. వీరిలో తెలుగువారైన ఇద్దరు సీనియర్ శాస్త్రవేత్తలు ఉన్నారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ కుమార స్వామి తంగరాజ్, తెలంగాణకు చెందిన రామ్ రెడ్డి మామిడి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. కుమార స్వామి తంగరాజ్ సీసీఎంబీ శాస్త్రవేత్త కాగా, రామ్ రెడ్డి పశు సంవర్ధక పాడి పరిశ్రమలో గణనీయమైన కృషి చేశారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమ రంగ అభివృద్ధికి...ప్రత్యేకించి సహకార సంఘాల నేతృత్వంలో గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడంలో మార్గదర్శక కృషికి గుర్తింపుగా తెలంగాణకు చెందిన మామిడి రామ్ రెడ్డికి 2026 సంవత్సరానికి పద్మశ్రీ పురస్కారం లభించింది. రైతు కేంద్రిత అభివృద్ధికి పాటుపడే మామిడి రామ్ రెడ్డి... పశుసంవర్ధకం, పాడి పరిశ్రమలో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామీణ వర్గాలకు స్థిరమైన జీవనోపాధిని కల్పించారు. ఆయన దార్శనికత, నాయకత్వం ద్వారా సమష్టి వృద్ధి, న్యాయమైన మార్కెట్ అవకాశాలు, రైతులకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంలో సహకార సంస్థలు ప్రభావవంతమైన వేదికలుగా మారాయి. సహ వికాస స్థాపకులుగా ఆయన సంస్థాగత పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణపై ప్రధానంగా దృష్టి సారిస్తూ పాల దిగుబడిని మెరుగుపరిచే స్థిరమైన సహకార సంస్థలను స్థాపించి, వాటిని పెంపొందించారు. ఆయన ప్రయత్నాలు ఉత్పత్తికి మించి విస్తరించాయి. సామర్థ్యాలను పెంపొందించడానికి ఆయన అత్యంత ప్రాధాన్యమిచ్చారు. రైతులకు పశువుల నిర్వహణ, పాడి కార్యకలాపాలు, ఆర్థిక నిర్వహణలోనూ శిక్షణనిచ్చి, దీర్ఘకాలిక స్వావలంబనకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చేందుకు రామ్ రెడ్డి ఎంతగానో కృషి చేశారు. ముఖ్యంగా మామిడి రామ్ రెడ్డి మహిళల నేతృత్వంలోని సహకార సంస్థలను నిరంతరం ప్రోత్సహించారు. నిర్ణయం తీసుకోవడంలో, ఆర్థిక కార్యకలాపాల్లో మహిళలు ఎక్కువగా పాల్గొనడాన్ని ప్రోత్సహించారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు గ్రామీణ మహిళలకు ఆదాయ అవకాశాలను పెంచడంలో, సహకార విధానంలో వారి పాత్రను బలోపేతం చేయడంలో ఎంతగానో సహాయపడ్డాయి. దార్శనిక నాయకుడిగా పేరున్న మామిడి రామ్ రెడ్డి కృషి తెలంగాణ అంతటా గ్రామీణ జీవనోపాధిపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. పశు సంవర్ధక, పాడి పరిశ్రమల్లో సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర వృద్ధికి జీవితాంతం కృషి చేసిన ఆయన నిబద్ధతకు పద్మశ్రీ పురస్కారం మంచి గుర్తింపుగా నిలుస్తుంది.

### ఏఎస్సై ఆనందంకు ఎంఎస్ఎం మెడల్



జగిత్యాల టౌన్, జనవరి 25 (ఈవార్తలు): కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ (ఎంఎస్ఎం) మెడల్ కు స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై ఆనందం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. విధి నిర్వహణలో భాగంగా నిబద్ధతతో, కష్టపడి పనిచేసే పోలీస్ అధికారులకు ఇలాంటి గుర్తింపు లభించడం ఇతర సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12 మంది పోలీస్ అధికారులకు ఎంఎస్ఎం మెడల్ లభించగా, అందులో జగిత్యాల జిల్లా నుంచి ఏఎస్సై ఆనందం ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఆనందం 1989 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2020లో ఏఎస్సైగా పదోన్నతి పొందారు. తన సుదీర్ఘ సేవా కాలంలో 2012లో రాష్ట్ర పోలీస్ సేవా పథకం, అలాగే 2018లో ఉత్తమ సేవా పథకానికి ఎంపికయ్యారు.

#### జన్యుశాస్త్రంలో ఎనలేని కృషి

మానవ జన్యుశాస్త్రం, జనగణన జన్యుశాస్త్రం (పాపులేషన్ జెనోమిక్స్) రంగాల్లో చేసిన అసాధారణ కృషికి గాను తెలంగాణకు చెందిన ప్రముఖ జన్యుశాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్‌కు పద్మశ్రీ పురస్కారం లభించింది. భారతదేశ జన్యు చరిత్రపై అవగాహన, ప్రజారోగ్యంపై దాని కీలక ప్రభావాలను పూర్తిగా మార్చేసిన మూడు దశాబ్దాల అద్భుతమైన పరిశోధనలకు ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుంది. భారతీయ జనాభా విషయంలో జన్యు నిర్మాణంపై చేసిన అగ్రగామి అధ్యయనాలకు గాను డాక్టర్ తంగరాజ్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. భారతీయులందరిలో లోతైన ఉమ్మడి పూర్వీకత ఉందని ఆయన చేసిన కీలక పరిశోధనలు నిరూపించాయి. ఆఫ్రికా నుంచి భారత ఉపఖండానికి ఆది మానవుల వలసలపై బలమైన జన్యు ఆధారాలను ఇవి అందించాయి. ఈ ఫలితాలు మానవ పరిణామం, జనాభా వైవిధ్యంపై జరుగుతున్న అంతర్జాతీయ అధ్యయనాలలో భారత్‌ను ఒక ప్రధాన కేంద్రంగా నిలబెట్టాయి. మానవ మూలాలను గుర్తించడమే కాకుండా వ్యాధుల బారిన పడే అవకాశంపై జనగణన జన్యుశాస్త్రం ఏ విధంగా ప్రభావం చూపుతుందన్న విషయాన్ని అర్థం చేసుకోవడంలో డాక్టర్ తంగరాజ్ కృషి ఎంతగానో తోడ్పడింది. విభిన్న వర్గాల్లోని జన్యు వైవిధ్యాలను ఆరోగ్య ఫలితాలతో అనుసంధానించడం ద్వారా ఆయన పరిశోధన భారత్‌లో ప్రిసిషన్ మెడిసిన్, నివారణ ఆరోగ్య సంరక్షణ వ్యూహాలకు శాస్త్రీయ పునాది వేసింది. అనేక జాతీయ జీనోమ్ కార్యక్రమాలలో కీలక భాగస్వామిగా ఉన్న డాక్టర్ తంగరాజ్.. దేశ జన్యు పరిశోధన వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. జీనోమ్ మ్యాపింగ్ కార్యక్రమాలు, అరుదైన వ్యాధులకు సంబంధించిన మిషన్లలో ఆయన నాయకత్వం.. సంక్లిష్టమైన జన్యుపరమైన సమాచారాన్ని ప్రజారోగ్య ప్రణాళిక, విధాన రూపకల్పనకు ఉపయోగపడేలా మార్చడంలో సహాయపడింది. పరిశోధన ద్వారా దేశ నిర్మాణానికి, అత్యున్నత శాస్త్రీయ ప్రమాణాలకు డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ అందించిన నిరంతర నిబద్ధతను ఈ పద్మశ్రీ అవార్డు గుర్తిస్తుంది. మానవ మూలాల జ్ఞానాన్ని నేటి ఆరోగ్య సంరక్షణ సవాళ్లతో అనుసంధానించే 'జన్యుశాస్త్ర ఆధారిత ప్రజారోగ్య వ్యవస్థ' దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణానికి ఆయన సహకారం నిరంతరం మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది.




# ప్రభుత్వ జీతం వద్దు

## ఒక్క రూపాయి తీసుకోను.. మంతెన సంచలన నిర్ణయం

అమరావతి, జనవరి 25 (ఈవార్తలు): ప్రముఖ యోగా, ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు తన ప్రభుత్వ పదవికి సంబంధించి ఒక ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యోగా, నేచురోపతి విభాగం సలహాదారుగా నియమితులైన ఆయన, క్యాబినెట్ హోదా ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి జీతభత్యాలు గానీ, ఇతర సౌకర్యాలు గానీ స్వీకరించబోనని స్పష్టం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లో సీఎం చంద్రబాబు.. మంతెన సత్యనారాయణ రాజును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయం తెలిసిందే. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న 'సంజీవని' వంటి ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఆయన సలహాలు తీసుకోవాలని సీఎం భావించారు. ఈ నేపథ్యంలో మంతెనతో సీఎం చంద్రబాబు దాదాపు 20 నిమిషాల పాటు చర్చించి, పదవిని చేపట్టాలని కోరారు. అయితే, ఈ పదవిని స్వీకరించడానికి తాను మొదట విముఖత చూపినట్లు మంతెన తెలిపారు. కేవలం తెరవెనుక ఉండి సలహాలు ఇస్తానని చెప్పగా, అధికారిక హోదా ఉంటేనే సూచనలకు విలువ ఉంటుందని, పనులు వేగంగా జరుగుతాయని సీఎం చంద్రబాబు నచ్చజెప్పినట్లు వివరించారు. ముఖ్యమంత్రి కోరికను కాదనలేక పదవిని స్వీకరించడానికి అంగీకరించినప్పటికీ, తాను కొన్ని కఠినమైన షరతులు విధించినట్లు మంతెన పేర్కొన్నారు. "నేను ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా జీతంగా తీసుకోను. ప్రభుత్వ వాహనం సహా ఎలాంటి సౌకర్యాలు వినియోగించుకోను. ఈ నిబంధనలకు అంగీకరిస్తేనే బాధ్యతలు చేపడతాను" అని సీఎంకు తేల్చిచెప్పగా, ఆయన అందుకు సమ్మతించారని మంతెన వెల్లడించారు. గత 35 ఏళ్లుగా తన పుస్తకాలపై వచ్చే ఆదాయంతోనే జీవిస్తున్నానని, తాను



నిర్వహిస్తున్న ఆశ్రమం నుంచి కూడా జీతం తీసుకోలేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ధనం ప్రజలదేనని, దానిని స్వీకరించకూడదనేది తన జీవిత నియమమని ఆయన అన్నారు.

## హిందూ యువకుడి సజీవ దహనం


**బంగ్లాదేశ్‌లో మరో ఘోరం**

ఢాకా: బంగ్లాదేశ్ లో మరో ఘోరం చోటుచేసుకుంది. ఓ హిందూ యువకుడిని దుండగులు సజీవ దహనం చేశారు. శుక్రవారం రాత్రి నార్సింగ్డి ప్రాంతంలోని ఓ షాపులో చంచల్ భౌమిక్ (23) అనే యువకుడు నిద్రిస్తుండగా దుండగులు దాడి చేశారు. షాపు షట్టర్ మూసేసి పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటల వేడికి నిద్రలో నుంచి లేచిన చంచల్ బయటపడేందుకు విఫలయత్నం చేశాడు. చంచల్ మంటల్లో కాలి చనిపోయాడని నిర్ధారించుకున్నాకే దుండగులు అక్కడి నుంచి వెళ్లిపోయారని స్థానికులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# 1 నుంచి పట్టణ భూముల ధరల పెంపు

**10 శాతం పెరగనున్న మార్కెట్ విలువ**

అమరావతి, జనవరి 25 (ఈవార్తలు): ఏపీలోని పట్టణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను పెంచుతూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భూముల విలువలను 10 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త ధరలు రాబోయే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంతో పాటు అధికారిక విలువకు, వాస్తవ మార్కెట్ విలువకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది ఫిబ్రవరిలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూముల విలువలను 5 నుంచి 10 శాతం వరకు సవరించారు. అయితే, ఈసారి పెంపును కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయడం గమనార్హం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొన్నిచోట్ల అశాస్త్రీయంగా ధరలు పెంచారనే విమర్శల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని ప్రాంతాల్లో ధరలను తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేసింది. తాజాగా మళ్లీ పట్టణ ప్రాంతాల్లో ధరలను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా కమిటీలు ఈ విలువల సవరణను ఖరారు చేస్తాయి. ఆయా ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, రోడ్ల కనెక్టివిటీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ పెంపు ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సవరించిన ధరల వివరాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. 2024--25 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి రూ.8,843 కోట్ల ఆదాయం రాగా, 2025--26 సంవత్సరానికి గాను రూ.11,221 కోట్లను లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇప్పటికే ఈ లక్ష్యంలో జనవరి 9 నాటికి రూ.8,391 కోట్లు వసూలు కావడం విశేషం. తాజా పెంపుతో ప్రభుత్వ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది.



# పద్మ పురస్కారాల గ్రహీతల జాబితా




**పద్మ విభూషణ్**

1. ధర్మేంద్ర సింగ్ డియోల్ (మరణానంతరం) – కళలు – మహారాష్ట్ర
2. కె.టి. థామస్ – పబ్లిక్ అఫైర్స్ – కేరళ
3. ఎన్. రాజం – కళలు – ఉత్తర ప్రదేశ్
4. పి. నారాయణన్ – సాహిత్యం, విద్య – కేరళ
5. వి.ఎస్. అచ్యుతానందన్ (మరణానంతరం) పబ్లిక్ అఫైర్స్ – కేరళ

**పద్మ భూషణ్**

1. అల్కా యాగ్నిక్ – కళలు – మహారాష్ట్ర
2. భగత్ సింగ్ కోష్యారీ – పబ్లిక్ అఫైర్స్ – ఉత్తరాఖండ్
3. కల్లిపట్టి రామసామి పళనిస్వామి – వైద్యం – తమిళనాడు
4. మమ్ముట్టి – కళలు – కేరళ
5. నోరి దత్తాత్రేయుడు – వైద్యం – యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
6. పీయూష్ పాండే (మరణానంతరం) – కళలు – మహారాష్ట్ర
7. ఎస్.కె.ఎం. మేలానందన్ – సామాజిక సేవ – తమిళనాడు
8. శతావధాని ఆర్. గణేష్ – కళలు – కర్ణాటక
9. శిబు సోరెన్ (మరణానంతరం) – పబ్లిక్ అఫైర్స్ – ఝార్ఖండ్
10. ఉదయ్ కొటక్ – వాణిజ్యం, పరిశ్రమలు – మహారాష్ట్ర
11. వి.కె. మల్హోత్రా (మరణానంతరం) – పబ్లిక్ అఫైర్స్ – ఢిల్లీ
12. వెల్లపల్లి నటేశన్ – పబ్లిక్ అఫైర్స్ – కేరళ
13. విజయ్ అమృత్‌రాజ్ – క్రీడలు – యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

**పద్మశ్రీ**


1. ఎ.ఇ. ముత్తునాయగం – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి – కళలు – ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. – సామాజిక సేవ – కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ – వైద్యం – మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య – కళలు – గుజరాత్
6. అశోక్ ఖాడే – వాణిజ్యం, పరిశ్రమలు – మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ – క్రీడలు – పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ – క్రీడలు – మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి – కళలు – బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా – కళలు – మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) – కళలు – బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ – సామాజిక సేవ – జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి – ఇతరాలు (పురావస్తు శాస్త్రం) – ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుధ్రి తాటి – సామాజిక సేవ – ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు– సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ – సాహిత్యం, విద్య – ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ – కళలు – ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి – కళలు – తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా – కళలు – గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ – కళలు – ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి – కళలు – రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) – కళలు– ఆంధ్ర
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) – కళలు – తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – బీహార్
28. గూడూరు వెంకట్ రావు – వైద్యం – తెలంగాణ
29. హెచ్.వి. హండే – వైద్యం – తమిళనాడు
30. హాలీ వార్ – సామాజిక సేవ – మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) – కళలు – పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా – కళలు – అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ – క్రీడలు – పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ – సామాజిక సేవ – చండీగఢ్
35. జనార్దన్ బాపురావ్ బోథే – సామాజిక సేవ – మహారాష్ట్ర
36. జోగేష్ దేవిరి – ఇతరాలు (వ్యవసాయం) – అస్సాం
37. జుజెర్ వాసి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ – కళలు – పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ – క్రీడలు – పుదుచ్చేరి
40. కె. రామసామి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ – సివిల్ సర్వీస్ – తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) –పబ్లిక్ అఫైర్స్ – అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ – సాహిత్యం, విద్య – మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ – కళలు – కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ – కళలు – హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి – సామాజిక సేవ – కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ –సైన్స్ ఇంజనీరింగ్
49. కుమార్ బోస్ – కళలు – పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ –
51. ప్రొఫెసర్ (డా.) లార్స్–క్రిస్టియన్ కోచ్ – కళలు – జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా – సాహిత్యం, విద్య – రష్యా
53. మాధవన్ రంగనాథన్ – కళలు – మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ – కళలు – ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా – సాహిత్యం, విద్య – ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ – సాహిత్యం, విద్య – ఢిల్లీ
58. మంగళా కపూర్ – సాహిత్యం, విద్య – ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ – కళలు – గుజరాత్
60. మోహన్ నగర్ – సామాజిక సేవ – మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ – ఇతరాలు (పురావస్తు శాస్త్రం) – మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ – సాహిత్యం, విద్య – త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా – సామాజిక సేవ – గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ – కళలు – అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ – కళలు – తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ – వైద్యం – లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి – వైద్యం – తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి – కళలు – అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే – సాహిత్యం, విద్య – కర్ణాటక
70. ప్రతీక్ శర్మ – వైద్యం – యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ – క్రీడలు – ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – హిమాచల్
73. ప్రోసెన్‌జిత్ ఛటర్జీ – కళలు – పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ – వైద్యం – తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) – కళలు – తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి – సివిల్ సర్వీస్ – ఢిల్లీ
77. రబిలాల్ తుడు – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) – ఇతరాలు (వ్యవసాయం) – ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ – కళలు – మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ – కళలు – తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) – ఇతరాలు (పశుసంవర్ధన) – తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ – ఇతరాలు (రేడియో ప్రసారాలు) – ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) – వైద్యం –
85. రతిలాల్ బోరిసాగర్ – సాహిత్యం, విద్య – గుజరాత్
86. రోహిత్ శర్మ – క్రీడలు – మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ – సామాజిక సేవ – కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ – కళలు – నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ – ఇతరాలు (ఆధ్యాత్మికత) – పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర – కళలు – ఒడిశా
91. సరోజ్ మండల్ – వైద్యం – పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) – కళలు – మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ – వాణిజ్యం, పరిశ్రమలు – మహారాష్ట్ర
94. సవితా పునియా – క్రీడలు – హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ – సాహిత్యం, విద్య – జమ్మూ
96. శశి శేఖర్ వెంపటి – సాహిత్యం, విద్య – కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ – ఇతరాలు (వ్యవసాయం) – మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ –
99. శ్యామ్ సుందర్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో – కళలు – ఒడిశా
101. శివశంకరి – సాహిత్యం, విద్య – తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి – వైద్యం – కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ – సామాజిక సేవ – రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) – వాణిజ్యం, పరిశ్రమలు
105. తగా రామ్ భీల్ – కళలు – రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య – కళలు – పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ – సామాజిక సేవ – అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం – కళలు – తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ – కళలు – పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్
111. వెంపటి కుటుంబ శాస్త్రి – సాహిత్యం, విద్య – ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్విరిష్విలి (మరణానంతరం) – క్రీడలు
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) – కళలు –

## ఆర్జేడీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తేజస్వి

పాట్నా: రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తేజస్వి యాదవ్ నియమితులయ్యారు. అయితే ఈ నియామకంపై ఆయన సోదరి, లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య తీవ్ర విమర్శలు చేయడం పార్టీలో కలకలం రేపుతోంది. పాట్నాలో ఆదివారం జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. నియామకం తర్వాత తేజస్వి తన తండ్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. తేజస్వి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పలువురు సీనియర్ నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ఒక నూతన శకానికి ఆరంభమని ఆర్జేడీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. మరోవైపు, తేజస్వి నియామకాన్ని ఉద్దేశించి రోహిణి ఆచార్య ఎక్స్‌లో సంచలన పోస్ట్ చేశారు. "చేతిలో కీలుబొమ్మగా మారిన రాకుమారుడి పట్టాభిషేకానికి వందిమాగధులకు, చొరబాటుదారుల గ్యాంగ్‌కు శుభాకాంక్షలు" అని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు కూడా, ఆర్జేడీ పరిస్థితి దయనీయంగా, ఆందోళనకరంగా ఉందని, ప్రస్తుత నాయకత్వమే దీనికి బాధ్యత వహించాలని అన్నారు. విరోధులు పన్నిన కుట్రతో పార్టీలోకి చొరబాటుదారులు ప్రవేశించి 'లాలూవాదాన్ని' నాశనం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. లాలూ ప్రసాద్ యాదవ్ సిద్ధాంతాలను నిజంగా విశ్వసించే కార్యకర్తలు, నాయకులు ఈ కుట్రలను బహిరంగంగా వ్యతిరేకించాలని ఆమె పిలుపునిచ్చారు.

## రూ. 2.51 లక్షల కోట్ల నష్టం

**గత వారం కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు.. టాప్ 9 కంపెనీల సంపద ఆవిరి**



ముంబై: గత వారం భారత స్టాక్ మార్కెట్లు భారీ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ప్రతికూల సెంటిమెంట్ కారణంగా దేశంలోని అత్యంత విలువైన టాప్–10 కంపెనీలలో తొమ్మిది సంస్థల మార్కెట్ విలువ ఏకంగా రూ. 2.51 లక్షల కోట్లు హరించుకుపోయింది. సూచీలు భారీగా పతనం కావడంతో పెట్టుబడిదారులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నష్టాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా దెబ్బతింది. ఆ సంస్థ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా రూ. 96,960.17 కోట్లు తగ్గి రూ. 18,75,533.04 కోట్లకు చేరింది. అలాగే, బజాజ్ ఫైనాన్స్ మార్కెట్ విలువ కూడా రూ. 14,093.93 కోట్లు పడిపోయి రూ. 5,77,353.23 కోట్లకు పరిమితమైంది. ఐసీఐసీఐ బ్యాంక్ రూ. 48,644 కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ. 22,923 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ. 17,533 కోట్ల చొప్పున తమ మార్కెట్ విలువను కోల్పోయాయి. ప్రపంచ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిరంతర అమ్మకాలు, రూపాయి బలహీనపడటం వంటి అంశాలు మార్కెట్ పతనానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా మాట్లాడుతూ.. దేశీయ, అంతర్జాతీయ ఆందోళనల కారణంగా అమ్మకందారులు మార్కెట్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నారని తెలిపారు. ఈ వారంలో సెన్సెక్స్ 2,032 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఇతర దిగ్గజాలైన టీసీఎస్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్ కూడా తమ మార్కెట్ విలువలో గణనీయమైన నష్టాలను చవిచూశాయి. అయితే, ఈ అమ్మకాల సునామీలోనూ హిందుస్థాన్ యూనిలీవర్ ఒక్కటే లాభపడిన సంస్థగా నిలిచింది. దాని మార్కెట్ విలువ రూ. 12,311.86 కోట్లు పెరిగి రూ. 5,66,733.16 కోట్లకు చేరడం విశేషం. కాగా, ఈ నష్టాల తర్వాత కూడా రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే అత్యంత విలువైన కంపెనీగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది.

## టీవీకే 'విజిల్' గుర్తు ఆవిష్కరణ

**మహాబలిపురంలో కార్యకర్తల సమావేశం**



సమర శంఖం పూరించిన 'దళపతి' విజయ్

మహాబలిపురం: తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు విజయ్, తన పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చెన్నై సమీపంలోని మహాబలీపురంలో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల భారీ సమావేశంలో విజయ్ ఈ గుర్తును ప్రకటించారు. వేదికపై స్వయంగా విజిల్ వేసి, రాబోయే ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డీఎంకే పాలనను 'దుష్ట శక్తి' అని, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని 'అవినీతి శక్తి' అని అభివర్ణించారు. "ఈ దుష్ట శక్తి గానీ, ఆ అవినీతి శక్తి గానీ తమిళనాడును పాలించడానికి వీల్లేదు. దానిని ఎదుర్కొనే ధైర్యం టీవీకేకు మాత్రమే ఉంది" అని స్పష్టం చేశారు. రెండు ద్రావిడ పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని విజయ్ ఆరోపించారు. ఏఐఏడీఎంకే బహిరంగంగా లొంగిపోతే, డీఎంకే పరోక్షంగా లొంగిపోయిందని విమర్శించారు. "మేము ఎవరి ఒత్తిడికీ తలొగ్గం. ఈ ముఖం చూస్తే ఒత్తిడికి లొంగేలా ఉందా" అని ప్రశ్నించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. "2026 ఎన్నికలు కేవలం ఎన్నికలు కావు, అదొక ప్రజాస్వామ్య యుద్ధం. ఈ యుద్ధానికి మీరే నాయకులు, మీరే కమాండర్లు" అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. సినిమా కెరీర్ పరంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలను, ఈ నేలను కాపాడటమే తన లక్ష్యమని విజయ్ ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం ఇటీవల టీవీకేకు 'విసిల్' గుర్తును కేటాయించిన విషయం తెలిసిందే.

## తమిళనాడులో హిందీకి చోటు లేదు: స్టాలిన్



చెన్నై: తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తలముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు. 1964–65 మధ్యకాలంలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆత్మార్పణం చేసుకున్న వారిని తమిళనాడు 'భాషా అమరవీరులు'గా గౌరవిస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం–2020 ద్వారా హిందీని రుద్దే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో తమిళనాడులో తమిళం, ఇంగ్లీష్ అనే ద్విభాషా సూత్రమే అమలవుతోంది. మరోవైపు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ కూడా భాషా అమరవీరులకు నివాళులు అర్పించారు. "తల్లి తమిళం మా ప్రాణంతో సమానం" అని పళనిస్వామి పేర్కొన్నారు.

## కెనడాలో భారత సంతతి యువకుడి హత్య

ఒట్టావా: కెనడాలో భారత సంతతి యువకుడు హత్యకు గురయ్యాడు. నడి వీధిలో దుండగులు కాల్పులు జరిపి అతడిని చంపేశారు. బర్నబే సిటీలో ఈ హత్య జరిగింది. కాల్పుల ఘటనకు సంబంధించిన సమాచారం అందడంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు యువకుడిని కాపాడేందుకు ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాంకోవర్ సిటీకి చెందిన భారత సంతతి యువకుడు దిల్ రాజ్ సింగ్ గిల్ (28) గురువారం బర్నబే సిటీకి వెళ్లాడు. అక్కడ గుర్తుతెలియని దుండగులు గిల్ పై కాల్పులు జరిపారు. సాయంత్రం 5:30 గంటల సమయంలో 3700 కెనడా వే ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు బుల్లెట్ గాయాలతో పడి ఉన్న గిల్ ను రక్షించే ప్రయత్నం చేశారు. కాగా, మృతుడు గిల్ కు నేర చరిత్ర ఉందని, ఘటనా స్థలంలో లభించిన ఆధారాల ప్రకారం గ్యాంగ్ వార్ కారణంగానే ఈ హత్య జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు, బక్స్టన్ స్ట్రీట్ లో ఓ కారును గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టారని పోలీసులు తెలిపారు. ఈ రెండు ఘటనలకు సంబంధం ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

## తమిళనాడుకు ఐఎండీ హెచ్చరిక

**పలు జిల్లాల్లో కుండపోత!.. నైరుతి బంగాళాఖాతంలో అస్థిరత**



చెన్నై: తమిళనాడులోని తొమ్మిది జిల్లాల్లో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. రాబోయే రెండు రోజుల పాటు వాతావరణ పరిస్థితులు అస్థిరంగా ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తూర్పు వాతావరణ తరంగం ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నాయని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దీని కారణంగా చెంగల్పట్టు, తిరువణ్ణామలై, విల్లుపురం, కళ్లకురిచ్చి, సేలం, నామక్కల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే, కడలూరు, తంజావూరు, రామనాథపురం జిల్లాల్లో కూడా పగటిపూట బలమైన వర్షాలు పడొచ్చని పేర్కొంది. చెన్నై నగరం, దాని శివారు ప్రాంతాల్లో పగటిపూట ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు పలుచోట్ల కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అడపాదడపా కురిసే జల్లుల వల్ల, ముఖ్యంగా రద్దీ సమయాల్లో ట్రాఫిక్‌కు తాత్కాలిక అంతరాయం కలగవచ్చని తెలిపింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం ఉందని, కొన్నిచోట్ల ఉరుములు, పిడుగులు పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. సోమవారం కూడా తమిళనాడు వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కొనసాగుతాయని, అయితే రాష్ట్రంలోని అంతర్గత ప్రాంతాల్లో వర్ష తీవ్రత క్రమంగా తగ్గుతుందని ఐఎండీ వివరించింది. ఆసక్తికరంగా, వర్షాలు కురుస్తున్నప్పటికీ, రాష్ట్రంలో పొగమంచు లేకపోవడం వల్ల రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని అంచనా వేసింది. సాధారణం కంటే 3 డిగ్రీల సెల్సియస్ వరకు రాత్రి ఉష్ణోగ్రతలు పెరిగి, రాత్రులు కాస్త వెచ్చగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు, ప్రజలు ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అధికారులు జారీ చేసే సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలని కోరింది. బంగాళాఖాతంలో సముద్ర పరిస్థితులు అస్థిరంగా ఉండే అవకాశం ఉన్నందున, మత్స్యకారులు కూడా వాతావరణ బులెటిన్లను నిరంతరం గమనించాలని అధికారులు సూచించారు.

## గుజరాత్‌లో ఆరుగురి దుర్మరణం


**రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు బీభత్సం..**


గాంధీనగర్: గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అమీర్‌గఢ్‌లోని ఇక్బాల్‌గఢ్ జాతీయ రహదారిపై రాంగ్ రూట్‌లో అతివేగంగా దూసుకొచ్చిన ఓ ట్రక్కు, ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ట్రక్కు ఢీకొన్న వేగానికి కారు పూర్తిగా నుజ్జునుజ్జయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన మరొకరు ఆసుపత్రికి తరలించిన తర్వాత ప్రాణాలు విడిచారు. గాయపడిన మిగతా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని, వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద శబ్దం విన్న స్థానికులు, ఇతర వాహనదారులు అక్కడికి చేరుకుని అధికారులకు సమాచారం అందించారు. అమీర్‌గఢ్ పోలీసులు, వైద్య బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. కారు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులకు తప్పించుకునే అవకాశం కూడా లభించలేదని ఓ పోలీసు అధికారి తెలిపారు. ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ ఘటనా స్థలం నుంచి పరారయ్యాడని, అతడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రాంతంలో భారీ వాహనాలు తరచూ రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తుండటంతోనే ఇలాంటి ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేసి, ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు

లవ్లీ చిత్రం

కృతి శెట్టి







## రాజేంద్రప్రసాద్‌కు పద్మశ్రీ



కేంద్రప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. కేంద్రం ఐదుగురిని పద్మవిభూషణ్, 13 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీకి ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి 11 మందికి పద్మ పురస్కారాలున్నాయి. ఏపీకి చెందిన నలుగురు, తెలంగాణకు చెందిన ఏడుగురిని కేంద్రం పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. సినీ రంగం నుంచి నటకిరీటీ రాజేంద్రప్రసాద్, మమ్ముట్టి, దివంగత బాలీవుడ్ యాక్టర్ ధర్మేంద్ర, మురళీమోహన్ పద్మ పురస్కారాలకు ఎంపికైన వారిలో ఉన్నారు.

### కళల రంగంలో పద్మపురస్కారాలు:

నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కు (ఏపీ) -పద్మశ్రీ
దీపికారెడ్డి (తెలంగాణ)- పద్మశ్రీ (కళారంగం)
మాగంటి మురళీమోహన్ (ఏపీ)-పద్మశ్రీ
మలయాళ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్
దివంగత బాలీవుడ్ యాక్టర్ ధర్మేంద్ర -పద్మ విభూషణ్
తమిళ నటుడు ఆర్ మాధవన్- పద్మశ్రీ




## సర్దార్2పైనే కార్తీ ఆశలు



కోలీవుడ్ క్రేజీ స్టార్స్ సూర్య, కార్తి ఈ మధ్య రేసులో వెనకబడ్డారు. ఒక దశలో బ్లాక్ బస్టర్ మూవీస్‌ని అందించిన ఈ సోదరులు ఇప్పుడు వరుస ఫ్లాపులతో సతమతమవుతున్నారు. భారీ ప్రయోగాత్మక చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన సూర్య జై భీమ్ తరువాత ఆ స్థాయిలో ప్రభావం చూపించలేకపోతున్నాడు. సోదరుడు తడబడుతున్నా తమ్ముడు కార్తి యాక్షన్ సినిమాలతో హిట్‌లని దక్కించుకుంటూ వచ్చాడు. కానీ ఈ మధ్య అన్న సూర్య తరహాలోనే సర్దార్ తరువాత నుంచి ఆ స్థాయి సక్సెస్‌లని దక్కించుకోలేకపోతున్నాడు. రీసెంట్‌గా కార్తి చేసిన వావ వాతియార్ వివాదాల మధ్య విడుదలై ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయింది. జనవరి 14న సంక్రాంతి బరిలో నిలిచిన ఈ సినిమా ఏమాత్రం ప్రభావన్ని చూపలేకపోయింది. దీంతో ఇప్పుడు అందరి చూపు సర్దార్ 2పై పడింది. 2022, అక్టోబర్ 21న విడుదలైన సర్దార్ మూవీ కార్తి సినిమాల్లో భారీ విజయాన్ని సాధించింది. ఏజెంట్ సర్దార్‌గా, ఇన్‌స్పెక్టర్ విజయ్ ప్రకాష్‌గా రెండు పాత్రల్లో కార్తి అదరగొట్టాడు. మరీ ముఖ్యంగా సర్దార్ క్యారెక్టర్‌లో కార్తి పలికించిన నటన, ఆ క్యారెక్టర్‌ని రక్తి కట్టించిన తీరు సినిమా విజయంలో కీలక పాత్ర పోషించింది. కార్తి నటకు దర్శకుడు పీఎస్ మిత్రన్ మేకింగ్, టేకింగ్ కూడా తోడవ్వడంతో సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించి ఖైదీ తరువాత కార్తి కెరీర్‌లో వంద కోట్లు సాధించిన సినిమాగా నిలిచింది. కార్తి కెరీర్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమాకు దాదాపు మూడేళ్ల విరామం తరువాత సర్దార్కు సీక్వెల్‌గా సర్దార్ 2 రాబోతోంది. ఇందులోనూ కార్తి డ్యుయెల్ రోల్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే.

## క్రేజీ కాన్సెప్ట్ తో నితిన్ 36



టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ ఇప్పుడు రూట్ మారుస్తున్నారు. కమర్షియల్ ఎంటర్టైనర్స్, లవ్ స్టోరీస్ తో అలరించిన నితిన్.. ఈసారి ఒక క్రేజీ సైన్స్ ఫిక్షన్ డ్రామాతో ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. వెరైటీ కాన్సెప్టులతో సినిమాలు తీసే దర్శకుడు విఐ.ఆనంద్ ఈ ప్రాజెక్టును హ్యాండిల్ చేస్తుండటంతో పాజిటివ్ హైప్ క్రియేట్ అవుతోంది. రథ సప్తమి సందర్భంగా ఆదివారం ఈ సినిమాను అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. నితిన్ కెరీర్‌లో ఇది 36వ సినిమా. 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'ఊరు పేరు భైరవకోన' వంటి వైవిధ్యమైన సినిమాలతో తనకంటూ ఒక స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకున్నారు విఐ.ఆనంద్. ఇప్పుడు నితిన్ కోసం ఒక హై కాన్సెప్ట్ సైఫై కథను సిద్ధం చేశారు. ఇప్పటివరకు తెలుగు తెరపై చూడని ఒక కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఈ సినిమా ద్వారా అందించబోతున్నట్లు మేకర్స్ ప్రామిస్ చేస్తున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక రిలీజ్ చేసిన పోస్టర్‌పై ఉన్న "నో బాడీ నో రూల్స్" డిఫరెంట్ గా ఉంది. నితిన్ ముఖం నుంచి వస్తున్న పొగ, అందులో కనిపిస్తున్న సిటీ విజువల్స్ చూస్తుంటే దర్శకుడు వీఐ ఆనంద్ ఒక విజువల్ వండర్‌ను ప్లాన్ చేసినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా నితిన్ క్యారెక్టర్ చాలా రఫ్ అండ్ టఫ్ గా ఉండబోతోందని ఈ పోస్టర్ హింట్ ఇస్తోంది.

## ఆ యంగ్ హీరోకీ శ్రీలీల రెండవ నాయిక

తెలుగు హీరోయిన్ శ్రీలీల టాలీవుడ్ లో సెలక్టివ్ గా వెళ్తోన్న సంగతి తెలిసిందే. మునుపటిలా గ్లామర్ పాత్రలకు ఒకే చెప్పడం లేదు. సెకెండ్ లీడ్స్ కు ఛాన్స్ తీసుకోవడం లేదు. పాత్రలో గొప్పతనం..ఔన్నత్యం చూసి సైన్ చేస్తుంది. పారితోషికం కోసం కాకుండా ఫీజ్ తక్కువగా వచ్చినా మంచి పాత్రలు మాత్రమే చేయాలని బలంగా డిసైడ్ ముందుకెళ్తోంది. ఈ క్రమంలో తెలుగు సినిమాల్ని వదులుకోవడానికి కూడా సిద్ధంగా ఉంది. ఇప్పటికే తాను అనుకున్న ప్రణాళిక కూడా ఆచరణలోకి తీసుకొచ్చింది. దీనిలో భాగంగా బాలీవుడ్ లో చిన్న హీరోలతో పని చేయడానికి ఎంత మాత్రం వెనకడుగు వేయడం లేదు. సినిమాలో హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఉందంటే కమిట్ అయిపోతుంది. ఇప్పటికే అమ్మడు హిందీలో రెండు సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. వాటి రిలీజ్ కు ముందే కొత్త అవకాశాలు కూడా బాగానే వస్తున్నాయి. అలాగని అమ్మడు కంగారు పడలేదు. మరో తప్పిదం జరగకుండా ఆచితూచి వ్యహరిస్తోంది. అలాగే తమిళ్ లో కూడా సినిమాలు కమిట్ అవుతోంది. తాజాగా కోలీవుడ్ హీరోం కం డైరెక్టర్ ప్రదీప్ రంగనాథ్ ఓ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని తెరకెక్కించడానికి రెడీ అవుతున్నాడు. లవ్ టుడే తర్వాత మరోసారి కెప్టెన్ కుర్చీ ఎక్కుతున్నాడు.



## నయనతార పోస్టర్ రిలీజ్



మలయాళ సూపర్ స్టార్స్ మమ్ముట్టి, మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పొలిటికల్ థ్రిల్లర్ మూవీ 'ప్యాట్రియాట్'. అయితే పదిహేడేళ్ల తర్వాత వీరి కాంబో తెరపైకి రానుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక దీనికి మహేష్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో పుష్ప మూవీ ఫేమ్ ఫహాద్ ఫాజిల్, నయనతార కీ రోల్ ప్లే చేస్తున్నారు. అయితే ఈ చిత్రం సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 9న రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీ నుంచి లేడీ సూపర్ స్టార్ నయనతార ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఇక పోస్టర్‌లో నయనతార చాలా డీసెంట్ లుక్‌లో కనిపించారు. బూడిద కలర్ శారీలో కాలర్ నెక్ బౌజ్‌లో బ్లాక్ బొట్టుపిల్ల పెట్టుకుని కనిపించింది.

## పలాశ్ ముచ్చల్.. 10 కోట్ల దావా

మ్యూజిక్ కంపోజర్, దర్శకుడు పలాష్ ముచ్చల్ క్రికెటర్ స్మృతి మందన ఒకరి నుంచి ఒకరు విడిపోయిన సంగతి తెలిసిందే. పెళ్లి క్యాన్సిల్ అయిన తర్వాత ఆ ఇద్దరూ ఎవరికి వారు కెరీర్‌పై దృష్టి సారించారు. కానీ ఈ పెళ్లి అనంతర వివాదాలు మీడియా హెడ్ లైన్స్‌లోకొస్తున్నాయి. తాజా పరిణామం ప్రకారం.. విజ్ఞాన్ మానే అనే వ్యక్తిపై పలాష్ ముచ్చల్ రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేయడం ఇప్పుడు పరిశ్రమలో సంచలనంగా మారింది. ఈ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..ఇదివరకూ విజ్ఞాన్ మానే తన సహచరుడైన పలాష్ ముచ్చల్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఓ సినిమా కోసం పని చేస్తున్నప్పుడు పలాష్ తనను మోసం చేశారని, తన ఐడియాలను, తన పనిని తప్పుడు పద్ధతిలో వాడుకున్నారని సోషల్ మీడియాలలో ఆరోపించారు. అంతేకాదు స్మృతి మందనతో పెళ్లి ఆగిపోవడానికి మరొక మహిళతో పలాష్ సంబంధమే కారణమని కూడా విజ్ఞాన్ ఆరోపించాడు. అయితే ఈ ఆరోపణలు తన ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని, ఎటువంటి ఆధారాలు లేకుండా తనపై బురద చల్లుతున్నారని పలాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత, వృత్తిపరమైన గౌరవానికి భంగం కలిగించినందుకు గాను విజ్ఞాన్ మానే రూ.10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కోర్టులో పరువు నష్టం దావా వేశారు.






# అక్కడున్నది కాటేరమ్మ చిన్న కొడుకు!

**మరోసారి అభిషేక్ శర్మ వీర విహారం**
**ఆకాశమే హద్దుగా సిక్సుల మోత**
**తోడుగా సూర్యకుమార్ మెరుపులు**
**మూడో టీ20లో భారత్ విజయం**
**సిరీస్ కైవసం చేసుకున్న భారత్**



న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 154 పరుగుల టార్గెట్‌ని టీమ్ఇండియా 10 ఓవర్లలోనే 2 వికెట్లే కోల్పోయి ఛేదించింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌ను రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే భారత్ 3–0తో కైవసం చేసుకుంది. అభిషేక్ శర్మ (68లి; 20 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సూర్యకుమార్ యాదవ్ (57లి; 26 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. ఇషాన్ కిషన్ (28; 13 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంత సేపు షాట్లతో విరుచుకుపడ్డాడు. నాలుగో టీ20 బుధవారం (జనవరి 28) విశాఖపట్నంలో జరగనుంది. ఇన్నింగ్స్ తొలి బంతికే శాంసన్ ఔటైనా అభిషేక్, ఇషాన్ దూకుడుగా ఆడారు. దీంతో మూడు ఓవర్లకే భారత్ 49 పరుగులు చేసింది. తర్వాత ఇష్ సోధీ బౌలింగ్‌లో ఇషాన్ ఔటయ్యాడు. డఫీ వేసిన ఆరో ఓవర్‌లో అభిషేక్ రెండు ఫోర్లు, ఓ సిక్స్ బాది 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం సూర్యకుమార్ కూడా జోరందుకున్నాడు. సోధి వేసి ఎనిమిదో ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లు.. శాంట్నర్ బౌలింగ్‌లో 4, 6 కొట్టాడు. ఫిలిప్స్ వేసిన పదో ఓవర్‌లో రెండో బంతికి సిక్స్ బాదిన భారత కెప్టెన్.. ఐదో బంతికి ఫోర్ రాబట్టి.. అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. చివరి బాల్‌కు అతను బౌండరీ కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. అభిషేక్, సూర్య అభేద్యమైన మూడో వికెట్‌కు 40 బంతుల్లో 100 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (48; 40 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. మార్క్ చాప్‌మన్ (32), శాంట్నర్ (27) పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లు తక్కువ స్కోరుకే పరిమితమయ్యారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 3, రవి బిష్ణోయ్ 2, హార్దిక్ పాండ్య 2, హర్షిత్ రాణా ఒక వికెట్ పడగొట్టారు.

## వరల్డ్‌కప్ కోసం ఫైనలిస్ట్‌తోనే వామప్ మ్యాచ్



రెండేళ్ల క్రితం బార్బడోస్‌లో టీ20 ప్రపంచకప్‌ను ఒడిసిపట్టిన భారత్ స్వదేశంలో ట్రోఫీపై కన్నేసింది. ట్రోఫీని నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉన్న సూర్యకుమార్ సేన ఇప్పటికే న్యూజిలాండ్‌తో సిరీస్‌లో అదరగొడుతోంది. వరల్డ్‌కప్ సన్నద్ధతలో భాగంగా కివీస్‌తో సిరీస్ ముగియగానే విశ్రాంతి తీసుకోకుండా వామప్ మ్యాచ్ ఆడనుంది టీమిండియా. గత సీజన్ ఫైనల్లో తలపడిన దక్షిణాఫ్రికాతోనే ప్రాక్టీస్ మ్యాచ్‌తో మెగా టోర్నీలో అడుగుపెట్టనుంది. స్వదేశంలో ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మొదయల్యే పొట్టి ప్రపంచకప్ కోసం భారత జట్టు పక్కాగా సిద్ధమవుతోంది. ఇప్పటికే దక్షిణాఫ్రికాను ఓడించిన టీమిండియా.. సొంతగడ్డపై ఐదుమ్యాచ్‌ల సిరీస్‌లో న్యూజిలాండ్‌ను వణికిస్తోంది. ఫిబ్రవరి1న సిరీస్ ముగియడమే ఆలస్యం.. ఫిబ్రవరి 3న ముంబై చేరుకోనుంది సూర్యకుమార్ సేన. మరసటి రోజే అక్కడి డీవై పాటిల్ మైదానంలో సఫారీలతో వామప్ మ్యాచ్ ఆడనుంది. క్రిక్‌బజ్ కథనం ప్రకారం బీసీసీఐ, క్రికెట్ సౌతాఫ్రికా వామప్ మ్యాచ్ ఉంటుందని అంగీకరించాయి. అయితే.. ఐసీసీ ఇంకా వామప్ మ్యాచ్‌లన్ని షెడ్యూల్ విడుదల చేయనందున అధికారిక ప్రకటన చేయడానికి నిరాకరించాయి. రెండేళ్ల క్రితం ఫైనల్లో ఏడు పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా రెండోసారి విశ్వవిజేతగా నిలిచింది. వరల్డ్‌కప్‌లో గ్రూప్ ఏలోని భారత్ ఫిబ్రవరి 7న అమెరికాతో తొలి మ్యాచ్ ఆడనుంది. పాకిస్థాన్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియాతో లీగ్ దశలో తలపడనుంది. ఇక గ్రూప్ డీలోని దక్షిణాఫ్రికా ఫిబ్రవరి 9న కెనడాను ఢీకొట్టనుంది.

## భారత్‌లో ఆడేందుకు ఎదురుచూస్తున్నాం: స్కాట్లాండ్




ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లోకి స్కాంట్లాండ్ అనూహ్యంగా వచ్చేసింది. మొన్నటివరకూ ద్వైపాక్షిక సిరీస్‌లకు సన్నద్ధమైన ఆ జట్టు ఇప్పుడు వరల్డ్‌కప్ బరిలోకి దిగనుంది. బంగ్లాదేశ్ స్థానంలో ర్యాంకింగ్స్ ఆధారంగా బెర్తు సాధించిన స్కాంట్లాడ్.. తమకు అవకాశం కల్పించినందుకు అంతర్జాతీయ క్రికెట్ మండలికి కృతజ్ఞతలు తెలిపింది. ఆ దేశ క్రికెట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ట్రుడీ లిండ్‌బ్లేడ్ ఐసీసీ ఆహ్వానాన్ని స్వాగతిస్తున్నామని చెప్పాడు. భారత్‌లో వరల్డ్‌కప్ ఆడబోమన పతంపట్టిన బంగ్లాదేశ్‌కు షాకిస్తూ.. యూరప్ దేశమైన స్కాట్లాండ్‌కు అవకాశమిచ్చింది ఐసీసీ. బంగ్లాదేశ్ బోర్డు డిమాండ్లు ఐసీసీ నిబంధనలకు లోబడిలేనందున.. షెడ్యూల్ మార్చే ప్రసక్తే లేదని సీఈవో సనోజ్ గుప్తా శనివారం ఐసీసీకి లేఖ రాశాడు. దాంతో.. అధికారికంగా ప్రపంచకప్ బరిలోని 20 జట్ల జాబితాలోంచి బంగ్లాను తప్పించి.. స్కాట్లాండ్‌కు చోటు కల్పించారు. ప్రపంచకప్ బెర్తు ఆడలేకపోయామనే దిగులుతో ఉన్న స్కాట్లాండ్ క్రికెట్, ఆటగాళ్లు ఐసీసీ ఆహ్వానంతో ఎగిరి గంతేశారు. 'శనివారం ఐసీసీ నుంచి మాకు ఆహ్వానం అందింది. పురుషుల టీ20 ప్రపంచకప్ కోసం మీ జట్టును పంపిస్తారా అని ఐసీసీ మమ్మల్ని అడిగింది. అత్యున్నత క్రికెట్ బోర్డు ప్రతిపాదనను మేము స్వాగతించామ'ని ట్రుడీ లిండ్‌బ్లేడ్ వెల్లడించాడు. 'స్కాంట్లాండ్‌కు వరల్డ్‌కప్ ఆడే అవకాశమిచ్చిన ఐసీసీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఐసీసీ అధ్యక్షుడు జై షా నిర్ణయాన్ని మా జట్టు తరఫున స్వాగతిస్తున్నాం. విశ్వవేదికపై.. లక్షలాదిమంది అభిమానుల మధ్య ఆడడం స్కాట్లాండ్ ఆటగాళ్లకు దక్కిన మహాద్భుత అవకాశం ఇది. ఊహించని పరిణామాలతో మాకు వరల్డ్‌కప్ బెర్తు దక్కిందనే విషయం మాకు తెలుసు. ఇప్పటివరకూ మా జట్టు విదేశీ పర్యటనలకు సిద్ధమవుతోంది. ఇప్పుడు భారత్‌లో ప్రపంచకప్ కోసం సన్నద్ధం కానుంది' అని క్రికెట్ స్కాట్లాండ్ చైర్మన్ విల్ఫ్ వాల్ష్ పేర్కొన్నాడు.



## పాక్ సైలెంట్

**టీ20 వరల్డ్ కప్ జట్టు ప్రకటన**

టీ20 వరల్డ్ కప్ 2026లో పాల్గొనడంపై గత కొన్ని రోజులుగా సస్పెన్స్ కొనసాగిస్తున్న పాకిస్థాన్ ఎట్టకేలకు స్పష్టతనిచ్చింది. బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి తొలగించినందుకు నిరసనగా తాము కూడా తప్పుకుంటామని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ హెచ్చరించినప్పటికీ.. ఐసీసీ కఠిన ఆంక్షల హెచ్చరికతో పాక్ దిగొచ్చింది. ఆదివారం మధ్యాహ్నం సల్మాన్ అలీ ఆఘా సారథ్యంలో 15 మంది సభ్యుల జట్టును పీసీబీ ప్రకటించింది. ఈ జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్, స్టార్ పేసర్ షాహీన్ అఫ్రిది జట్టులోకి తిరిగి వచ్చారు.స్టార్ పేసర్ హారీస్ రౌఫ్‌ను జట్టు నుంచి తప్పించారు.

**పాకిస్థాన్ తుది జట్టు (15 మంది సభ్యులు):**

సల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజమ్, ఫహీమ్ అష్రఫ్, ఫకర్ జమాన్, ఖ్వాజా మొహమ్మద్ నాఫే (కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, నసీం షా, సాహిబ్‌జాదా ఫర్హాన్ (కీపర్), సైమ్ అయూబ్, షాహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (కీపర్), ఉస్మాన్ తారిక్.

## రోహిత్, హర్మన్ ప్రీత్‌కు పద్మశ్రీ

**టెన్నిస్ దిగ్గజం అమృతరాజ్‌కు పద్మభూషణ్**




76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో క్రీడాకారుల జోరు కొనసాగింది. టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృతరాజ్‌ను 'పద్మభూషణ్' వరించగా, టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లతో పాటు మరికొందరు పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికయ్యారు. భారత ప్రభుత్వం ఆదివారం మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఇందులో క్రీడా రంగానికి చెందిన 8 మంది ప్రముఖులు చోటు దక్కించుకున్నారు. భారత టెన్నిస్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పేరు విజయ్ అమృతరాజ్. ఈ ఏడాది క్రీడా విభాగంలో 'పద్మభూషణ్' (భారత మూడో అత్యున్నత పౌర పురస్కారం) అందుకున్న ఏకైక క్రీడాకారుడు ఆయనే. ఆయనకు గతంలో 1974లో అర్జున అవార్డు, 1983లో పద్మశ్రీ లభించాయి. వింబుల్డన్, యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌కు రెండుసార్లు చేరుకున్న ఘనత ఆయన సొంతం. భారత క్రికెట్ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా పురుషుల జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికయ్యారు. రోహిత్ శర్మ 2024లో టీ20 ప్రపంచకప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీని భారత్‌కు అందించిన సారథి కావడం విశేషం. 2025లో టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఆయన.. వన్డేల్లో ఇప్పటికీ కీలక ఆటగాడిగా కొనసాగుతున్నారు.

### పద్మశ్రీ పొందిన ఇతర క్రీడాకారులు

క్రికెటర్లతో పాటు హాకీ, అథ్లెటిక్స్ విభాగాల్లో రాణించిన క్రీడాకారులు కూడా ఈ జాబితాలో ఉన్నారు.

సవితా పునియా (హాకీ): భారత మహిళల హాకీ జట్టు గోల్ కీపర్

ప్రవీణ్ కుమార్ (పారా అథ్లెటిక్స్): పారా హైజంప్ స్టార్

బలదేవ్ సింగ్ (కోచ్): మహిళల హాకీలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన కోచ్

భగవాన్ దాస్ రైక్వార్.

కె. పజనివేల్.

వ్లాదిమిర్ మెస్ట్‌విరిష్విలి (కుస్తీ కోచ్): మరణానంతరం పద్మశ్రీ ప్రకటించారు.

**పురస్కారాల గణాంకాలు (2026)**

మొత్తం అవార్డులు: 131
పద్మ విభూషణ్: 5
పద్మభూషణ్: 13
పద్మశ్రీ: 113
మహిళా విజేతలు: 19 మంది

ఈవార్తలు
ప్రజావాణి
సంపాదకీయం
www.evarthalu.com
ఈవార్తలు
సోమవారం 26-1-2026



# గంగానది.. జీవుల నిధి



కోవెల సంతోష్ కుమార్
రచయిత

**ప్రపంచంలో పావు జనాభాకు అమే..**
**తల్లి అనంత జీవరాశికి ఆమే ప్రాణాధారం**
**ఆమె స్పర్శతోనే రోగాలన్నీ మటుమాయం**
**ఆమె నిశ్వాస సోకితేనే అంతులేని చైతన్యం**
**దివినుంచి భువికి దిగివచ్చిన జలదేవత**

ఆ నదిలో స్నానం చేస్తేనే జన్మజన్మల పాపాలు పోతాయట.. చనిపోయే ముందు ఆ నదిలో నీళ్లు తాగితే డైరెక్టుగా స్వర్గానికి వెళ్లిపోతారట. ఈ దేశానికి అది అతి ప్రవితం. ఇంకా చెప్పాలంటే దివినుంచి భువికి దిగివచ్చిన దేవత. అది ప్రవహించే మార్గం అంతా పవిత్రమే.. హిందువుల పాలిటి ప్రాణాధారం. స్వర్గంలో ఆమె మందాకిని, భూలోకంలో అలకనంద, పాతాళానికి వెళ్లాక భోగవతి, ముల్లోకాలలో తిరిగిన పుణ్యవతి, అందరికీ ఇష్టమైన పేరు గంగ, ఆ నీరు సోకితేనే అన్ని పాపాలు పరిహారం. ఆ నీరు తాగితే నూరు పున్నమల పుణ్యం. దాని తరంగాల నుంచి వచ్చే గాలి సోకితేనే చైతన్యం. ఆ మట్టి శరీరానికి రాసుకుంటే రోగాలన్నీ మటుమాయం. ఆధారం లేని వారికి ఆధారం. దేవతలకు అమృతం. మనకేమో గంగ. ఒక జీవనదిని వంద కోట్ల మంది ప్రజలు దేవతగా కొలుస్తున్నారు. అమ్మగా భావిస్తు న్నారు. ఆ నదీతీరంలో చనిపోవటమే భాగ్యంగా భావిస్తారు కొందరు. చనిపోయిన తమవారి ఆస్థికలను ఆ నదిలో కలిపితే ధన్యమని భావిస్తారు ఇంకొందరు. సాధువులకు అది తపోభూమి. ఇక్కడ తపస్సు చేయటం కోసం, ఉపాసనకోసం సిద్ధులు, సాధువులంతా తరలివస్తారు. ఏమిటీ గంగానది ప్రత్యేకత? మిగతా నదుల్లాగే అదీ పుట్టింది. కానీ, మిగతా వాటికంటే దీన్ని పవిత్రంగా భావించటానికి కారణం ఏమిటి? ప్రపంచంలో ఏ నదికీ లేని ప్రాధాన్యం గంగానదికి మాత్రమే ఉంది. గంగానది.. మన ఆధ్యాత్మిక సంస్కృతిలో ఒక భాగం.. భక్తి మార్గంలో గంగ హిందువులకు సంబంధించినంత వరకు కీలకమైన పాత్ర పోషిస్తుంది. అటు విష్ణు భక్తులకు, ఇటు శివభక్తులకు కూడా పవిత్రమైంది నది. నీటిని దేవతగా కొలవటం మన దగ్గర మాత్రమే ఉన్న సంప్రదాయం. అదీ గంగానదికున్న ప్రత్యేకతే వేరు.. రుగ్వేదంనుంచి రామాయణకాలం దాకా గంగానది ప్రస్తావన ఉంది. భారతదేశంలో తూర్పునుంచి పడమరకు ప్రవహిస్తున్న నదులన్నింటినీ పవిత్రంగా చెప్పుకుంటూ వచ్చారు. గంగావతరణం గురించి ఆసక్తికరమైన కథలు ప్రచారంలో ఉన్నాయి. రాముడి ముత్తాత భగీరథుడు శాపం వల్ల భస్మం అయిన పితృదేవతలను పుణ్యలోకాలకు పంపించేందుకు గంగ అవసరమైంది. ఆమెకోసం తపస్సు చేసి సాధించాడు. ఆమె ఆకాశం నుంచి దిగిరావటం కోసం, ఆమె దూకుడును అడ్డుకోవటం కోసం పరమేశ్వరుడే దిగి రావలసి వచ్చింది. శివుడి జటాజూటం నుంచి కిందకు దిగిన గంగ జహ్నుముని ఆశ్రమాన్ని ముంచెత్తిందట.. ఆయన గంగనంతా చిటికెలో తాగేశాడట. మళ్లీ భగీరథుడు ప్రార్థించటంతో చెవి నుంచి గంగను కిందకు వదిలాడట. అప్పటి నుంచి ఆమె పేరు జాహ్నవి అయింది. భూమినుంచి పాతాళందాకా ప్రవహించి గంగ పాతాళంలోని భగీరథుని తాతలకు ఉత్తమ గతులను కల్పించింది.

గంగానది ఎంతదూరం విస్తరించింది.. అది ఎంత పవిత్రమైందో చెప్పేందుకే ఈ కథ. వారణాసిలో గంగానది తీరంలోనే సత్యహరిశ్చందుడు కాపలా కాసిన స్మశాన వాటిక ఉంది. ఈ తీరంలో చనిపోవటం కోసమే చాలామంది కాశీకి వచ్చి ఉంటారు. ఈ నదికి ఈ దేశంలో ఉన్న ప్రాధాన్యం అది. అఘోరాలు, నాగా సాధువులు, ఇతర సిద్ధ పురుషులంతా ఈ తీరంలోనే ఉపాసన చేస్తుంటారు.. సాధారణ ఉపాసకులే కాకుండా వామాచార వాదులు, సిద్ధులు సైతం ఇక్కడే తపస్సు చేస్తారు. గంగానదికి ఉన్న పవిత్రత అలాంటిది. గంగ నీటిని కొంచెం తీసుకెళ్లి పూజగదిలో ఉంచుకుంటారంటే, హిందువులు ఎంతగా దీన్ని కొలుస్తారో అర్థం చేసుకోవచ్చు. ఈ నదికి ఇంత ప్రాధాన్యం ఇవ్వటం వెనుక కారణాలు లేకపోలేదు. దీని వెనుక కేవలం భక్తిభావమే కాదు.. ఆర్థిక, సాంకేతిక, వైద్య సంబంధమైన కారణాలు చాలా ఉన్నాయి. ఇది ప్రపంచానికే ఒక సమున్నతమైన సాంస్కృతిక నాగరికతను అందించిన నదీతీర ప్రాంతం. మన కల్చర్ ఒక చిత్రమైన జీవన విధానాన్ని జాతికి అందించింది.

మన దేశంలో భూమిని దేవతగా పూజిస్తారు.. నీటిని దేవతగా పూజిస్తారు. నిప్పును దేవుడిగా కొలుస్తారు. గాలిని దేవుడిగా పూజిస్తారు. ఆకాశాన్నీ దేవుడిగా పూజిస్తారు.. ప్రకృతిలోని అన్నీ కూడా దేవతలతో సమానమే.. గంగానదిని దేవతగా కొలవటం కూడా అందులో భాగమే. మన దేశంలోనే ఇలాంటి పద్ధతి ఉంది. బహుశా ముక్కోటి దేవతలు అందుకే ఏర్పడ్డారేమో. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో విస్తరించిన హిమాలయాల్లో గంగోత్రి దగ్గర గంగానది పుట్టినట్లుగా మనకు కనిపిస్తుంది. దీన్నే భాగీరథి అని పిలుస్తారు.. ఇది కిందకు ప్రవహిస్తూ దేవ ప్రయాగ దగ్గరకు చేరిన తరువాత అలకనందగా పేరు మార్చుకుంటుంది. అక్కడి నుంచి మరికొంత కిందకు వెళ్లిన తరువాత ఇది గంగగా మారుతుంది. అలా 2,510 కిలోమీటర్ల మేర ప్రవహించి భారత్ నుంచి బంగ్లాదేశ్ గంగ తొలి బిందువు గంగోత్రి దగ్గరే కనిపిస్తుంది కానీ, ఇది అంతర్వాహినిగా ప్రవహి స్తోందనేది మరో వాదన.

ఇది టిబెట్లోని మౌంట్ కైలాస్ పాదం దగ్గర ఉన్న మానస సరోవరం నుంచి అంతర్వాహినిగా ప్రవహించి గంగోత్రి దగ్గర బయటపడుతుందిట. మానస సరోవరానికి, గంగోత్రికి అంతర్లీనంగా గంగానదీ పాయ అనుసంధానంగా వుందని చెప్తారు. అయితే ఇది బయటకు స్పష్టంగా కనిపించని విషయం. కానీ, గంగోత్రి దగ్గరే ఇది భాగీరథిగా పుట్టినట్లు ఖచ్చితంగా చెప్పలేం. ఎందుకంటే నదీపాయ ఇక్కడ ఉద్భవించటం కంటే కూడా వేరే చోటి నుంచి వచ్చినట్లే కనిపిస్తుంది. అంతేకాదు బద్రీనాథ్ కూడా గంగకు జన్మస్థాన మంటారు. ఎందుకంటే, బద్రీనాథ్ విష్ణుమూర్తి నివాసమని విశ్వాసం. అదే వైకుంఠం అని అంటా రు. ఆ పాదపీఠం నుంచే గంగ పుట్టిందని భావిస్తా రు. ఇందులో నిజానిజాలను చర్చించటం కష్టం. గంగానది సముద్రమట్టానికి పదివేల అడుగుల ఎత్తు పైనుంచి పల్లానికి రెండున్నర వేల కిలోమీట ర్ల పైచిలుకు ప్రవహించి బంగాళాఖాతంలో కలిసిపోతుంది. అంత ఎత్తు నుంచి రావటం వల్ల నే కాబోలు.. దీన్ని ఆకాశగంగ అని పిలిచారు. విచిత్రమేమంటే ఇన్ని వేల కిలోమీటర్లలో గంగమ్మ ప్రవహించినంత మేర భూమినంతా పవిత్రంగానే భావిస్తారు. తీరం వెంట హరిహరుల దేవాలయాల కైతే అంతే ఉండదు.. లెక్కించటానికి వేళ్లే నొప్పులు పెడతాయి. ఇక్కడి ప్రజలకు ఆమె గంగమ్మ తల్లి. భవానీయే గంగామాత. పావన గంగ.. ఒక్కమాట లో చెప్పాలంటే ఈ దేశంలో నీళ్లు అన్న పదానికి పర్యాయ పదం గంగ. అంతగా ఇక్కడి జీవితాలతో గంగ ముడివేసుకుపోయింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, చరిత్రకు, సంస్కృతికి గంగతో ఎక్కడ లేని అనుబంధం ఉంది. మన నాగరికత మొత్తం అభివృద్ధి చెందిందే గంగాతీరంలో. ప్రపంచంలో మిగతా నదులకు, గంగకూ స్పష్టమైన తేడా ఉంది. ప్రపంచ జనాభాలో సుమారు పది శాతం ప్రజలకు గంగాతీరం నివాసం. అంటే ప్రతి పన్నెండు మందిలో ఒకరు గంగాతీరంలోనే ఉంటారు. గంగానది హరిద్వార్ దగ్గర మైదాన ప్రాంతంలో ప్రవేశిస్తుంది. త్రోవలో బోలెడు ఉపనదులు కలుస్తాయి. యమున కూడా గంగకు ఉపనదే. కాకుంటే ఇది పెద్ద నది కాబట్టి దీన్ని విడిగా పిలుస్తారు. ఈ రెండు నదుల ఒడ్డున ఉత్తర భారతదేశంలోని ప్రధాన నగరాలన్నీ అభివృద్ధి చెందాయి. బెంగాల్కు చేరేసరికి గంగ చీలి హుగ్లీ ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి బంగ్లాదేశ్లోకి ఎంటరవుతుంది. ఏడాదిలో మూడు పంటలు పండే డెల్టా గంగాతీరంలో ఉంది. దేశంలోనే అతి పెద్ద వ్యవసాయ క్షేత్రం గంగాతీరంలోనే అభివృద్ధి చెందింది. అభయారణ్యం, అద్భుత వనాలు గంగాతీరంలో తిరుగులేని పచ్చదనానికి ప్రతీక. అన్నింటికీ మించి రాయల్ బెంగాల్ పులి, డాల్ఫిన్, మంచినీటి షార్టు అన్నీ కూడా గంగానదికే ప్రత్యేకం. గంగానదిలో ప్రవహించే నీటికి కొన్ని ప్రత్యేక లక్షణాలు వున్నాయి. ఈ నీటిలో ఔషధ గుణాలు ఉన్నాయి. అందుకే ఈ నీటిని తాగితే ఆరోగ్యానికి మంచిదని చెప్తారు. ఈ నీటిలో ఉన్న ప్రత్యేక ఓషధ గుణాల వల్లనే ఈ నదీతరంగాలపై నుంచి వీచిన గాలులు కూడా శరీరాన్ని తేలికపరుస్తాయి. అందుకే ఈ తీరంలో సాధు సంతులు ఇక్కడ ఎక్కువకాలం జీవించగలుగుతారు. మన జీవితానికి, మన వ్యవసాయానికి, మన నాగరికతకు, మన సంస్కృతికి, మన ఆరోగ్యానికి.. ఏ రకంగా చూసినా గంగ ఆధారభూమిక.. అందుకే ఆమె మన దేవత.. దివ్య ఉషస్సులున్న భవాని.. వందల కోట్ల మందికి ఆమె ఆరాధ్య దేవత.. నలభై కోట్ల మందికి ఆమె అమ్మ ఒడి.. ఆమె ఒడిలో మరణించినా అది అదృష్టమేనని భావిస్తారు.. చనిపోయిన తరువాత తమ చితాభస్మాన్ని ఆ ఒడిలో చేర్చటం కోసం తపిస్తారు.. కోట్ల మందికి ఆమె ఆకాశం నుంచి దిగి వచ్చిన దేవత.. ఆదరించి అన్నం పెట్టే అన్నపూర్ణ.. సిద్ధులకు, సాధువులకు.. ఆమె లోగిలి ఒక తపోభూమి.. ఆమె వాకిలి ఒక సిద్ధభూమి.. ప్రపంచంలో అతి పెద్ద జల భూమి అది.. అతి పెద్ద నాగరికతా సమాజానికి నివాసస్థానం..

గంగ వంద కోట్ల మందికి ప్రాణవాయువు అందిస్తోంది. నలభై కోట్ల మందికి జీవితాన్నిస్తోంది. అరుదైన జంతురాశికి నివాసమైంది. అంతులేని పక్షి సంపదకు వాయులీనమైంది. అపురూప వృక్షసంపదకు ఆలవాలమైంది. ప్రపంచంలో మరెక్కడా లేని అద్భుతమైన వాతావరణం.. 21వేల చదరపు కిలోమీటర్ల సుదీర్ఘమైన పరీవాహ క ప్రాంతం.. పన్నెండున్నర వేల అడుగుల సగటు లోతు.. పశ్చిమాన హిమాలయ శ్రేణి నుంచి మొదలై.. తూర్పున బంగ్లాదేశ్ దాకా విస్తరించిన మహా నదీతీరం ఇది. ప్రత్యక్షంగా, పరోక్షంగా రోజువారి అవసరాల కోసం మిలియన్ల కొద్దీ భారతీయులు నూటికి నూరు శాతం ఆధారపడి ఉన్న పరీవాహక ప్రాంతం. కోట్ల మందికి ఇది మాత్రమే జీవనాధారం.. ఇక్కడి వ్యవసాయం.. ఇక్కడి అటవీ ప్రాంతం... ఇక్కడి వైల్డ్లైఫ్.. ఇక్కడి నాగరికత.. ప్రపంచంలోనే అతి పెద్ద జీవ సాంద్రత కలిగిన నదీతీరంగా పేరు పొందింది. ప్రపంచంలో అనేక నదులు ఉండవచ్చు. నదీనదాలు ప్రవహిస్తుండవ చ్చు. కానీ, గంగానది అంత స్వచ్ఛమైంది.. పవిత్ర మైంది మరొకటి లేదు. గంగ హిందూ విశ్వాసాన్ని మించి శక్తిమంతమైంది. ఒక గొప్ప దేశ ఆర్థిక వ్యవస్థకు గంగానది వెన్నుదన్ను. ఎందుకంటే ప్రపంచ జనాభాలో ప్రతి పది మందిలో ఒకరు ఈ నదీతీరంలోనే నివసిస్తున్నారు మరి. రుగ్వేదంలోని నదీస్తుతిలో తూర్పునుంచి పడమర వరకు ప్రవహిస్తున్న నదుల పేర్లు ప్రస్తావనకు వస్తాయి. వీటిలో గంగానదీ గురించి చాలా గొప్పగా వివరణ కనిపిస్తుంది. "వీరులారా మీ వంశగృహం.. మీ పవిత్ర స్నేహం.. మీ సంపద అంతా జాహ్నవి ఒడ్డున ఉన్నాయి" అని గంగ గురించిన వివరణ ఉంటుంది. అంతే కాదు.. ఈ వివరణ ఉన్న శ్లోకం తరువాతి రెండు వరుస శ్లోకాలలో గంగలో ఉండే డాల్ఫిన్ చేపల గురించి కూడా ప్రస్తావించారు.. అంటే రుగ్వేదంనాటికే వేల కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక గొప్ప నాగరికత విలసిల్లిందన్నది ఈ శ్లోకాలతో అర్థమవుతుంది.

ఉత్తరాఖండ్ రాష్ట్రం పరిధిలో హిమాలయ పర్వత ప్రాంతంలోని గంగోత్రి ఓ హిమానీనదం.. అంటే గ్లేసియర్... ఈ గంగోత్రి నుంచి భాగీరథి ఉద్భవిస్తున్నది. నిజానికి టిబెట్లోని మౌంట్ కైలాస్ దగ్గరే గంగ అదృశ్య రూపంలో పుట్టి గంగోత్రిని చేరుకుంటుందని మరో నమ్మకం... గంగోత్రి నుంచి ప్రవహించే భాగీరథి దేవ ప్రయాగ దగ్గర అలకనందగా మారిపోతుంది.. అలకనందా నదీపాయ దేవ ప్రయాగలో భాగీరథిలో కలిసి బద్రీనాథుడిని స్పృశిస్తూ కదులుతుంది.. అక్కడి నుంచే ఇది గంగగా మారుతుంది. హరిద్వారం దగ్గరకు వచ్చేసరికి మైదాన ప్రాంతంలో ప్రవేశిస్తుంది. హరిద్వారం దగ్గర గంగానదిని ఒక్కసారి చూస్తే అది ఎంత స్వచ్ఛంగా ఉంటుందో తెలుస్తుంది. హరిద్వార్ దగ్గర గంగ అడుగుభాగం స్పష్టంగా చూసేంత స్వచ్ఛంగా ఇక్కడి నీరు ఉంటుంది. అందుకే దీన్ని పవిత్రమని పిలిచేది. నీటికి రంగు, రుచి, వాసన అన్నవి ఏవీ లేవని సైన్స్ చెప్తుంది.. అలాంటి నీరు మనిషికి ప్రాణాధారంగా మారుతుందని కూడా సైన్స్ చెప్తుంది.. ఆ సైన్స్ చెప్పే అచ్ఛమైన, స్వచ్ఛమైన నీటిని మనం హరిద్వారలో గంగానదిలో చూడవచ్చు.. తాగవచ్చు. అన్ని రోగాలను మటుమాయం చేసుకోవచ్చు. మైదాన ప్రాంతంలో ప్రవేశించాక కోసి, గోమతి, శోణ వంటి ఉపనదులు గంగతో సంగమిస్తాయి. అలహాబాద్ దగ్గర యమున, సరస్వతిల పవిత్ర సంగమం జరుగుతుంది. ఈ మూడు నదుల తీరంలో ఉత్తర భారత దేశంలో అతి పెద్ద నగరాలు ఉన్నాయంటేనే అర్థం చేసుకోవచ్చు. దేశ రాజధాని ఢిల్లీ, కాన్పూరు, వారణాసి, అలహాబాద్, పాట్నా, కోల్కతా వంటి మహానగరాలు ఈ నదీతీరంలోనే అభివృద్ధి చెందాయి. యమున పెద్ద నదే కానీ, సాంకేతికంగా మాత్రం గంగకు ఉపనదే. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల కొద్దీ నదులు గంగానదిలో కలిసిపోతున్నాయి.. బెంగాల్ వరకు అప్రతిహతంగా ప్రవహించే ఈ మహానది.. అక్కడ రెండుగా చీలిపోతుంది.. హుగ్లీనదిగా ఇక్కడి నుంచి గంగ పాయ విడిగా వేరుదారిలో ప్రయాణిస్తుంది. ఈ నది ఒడ్డునే కోల్కతా ఉంది.. భారత దేశ జనజీవనం నేచర్ దగ్గరి అనుబంధాన్ని కలిగి ఉంటుంది. ఇందుకు ఉదాహరణ గంగాబేసిన్.. గంగాబేసిన్ భారతదేశ జీవన విధానంతో సంపూర్ణంగా ముడిపడి ఉండటం వల్లనే దీనికి దేనికీ లేని పవిత్రత వచ్చింది.. అతి పెద్ద మైదాన ప్రాంతం.. విశాలమైన డెల్టా.. అద్భుతమైన వనాలు.. అభయారణ్యాలు.. ఇవన్నీ గంగానది సొంతం. కోల్కత్తా దగ్గర హుగ్లీ–గంగా విశాలమైన డెల్టా ప్రారంభమవుతుంది. ఇక్కడ గంగానదిని మాల్టా అని పిలుస్తారు. మరి కొంత దూరం వెళ్లిన తరువాత పద్మగా పేరు మార్చుకుంటుంది.. బంగ్లాదేశ్లోకి ప్రవేశించిన తరువాత బ్రహ్మపుతానది చీలిక అయిన జమునతో కలుస్తుంది. అక్కడి నుంచి బంగ్లాదేశ్ మైదానాలలో గంగా మహాప్రవాహం సాగుతుంది. మధ్యలో మేఘన వచ్చి గంగతో సంగమిస్తుంది.. ఒకటా.. రెండా.. ఎన్ని నదులు.. ఎన్ని వాగులు.. లెక్కలేనన్ని ఈ విశాల నదీ ప్రవాహంలో కలిసిపోయి తమను తాము పునీతం చేసుకున్నాయి. సుందరమైన వనాలు.. తోటలు.. వ్యవసాయ క్షేత్రాలు.. డెల్టా మీదుగా రకరకాలుగా చీలుతూ.. అనేక రకాలుగా కలుసూ చివరకు బంగాళాఖాతంలో కలిసిపోతుంది గంగ.

గంగానదీ తీరం అంతటా అతి విస్తారమైన నాగరికత విలసిల్లిందనటానికి ఇక్కడ గంగానదీతీరంలో 23 ఉన్నాయి. 50వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న పట్టణాలు 48. అభివృద్ధి చెందిన నగరాలే తార్కాణం. లక్ష జనాభా కంటే ఎక్కువగా ఉన్న నగరాలు నగరాలు 29 ఉన్నాయి. నైసర్గిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, రాజకీయ. ఆహార అంశాలు గంగానదీ తీరాన్ని భూమికగా చేసుకున్నాయి. గంగోత్రిలో భాగీరథిగా పుట్టి అలకనందగా ప్రవహించిన చోటి నుంచి బంగాళాఖాతంలో కలిసేంత వరకు ఈ తీరంలో ఎన్ని సుందర వనాలు ఉన్నాయో లెక్కలేదు.. అభయారణ్యాల గురించి అయితే చెప్పనే అవసరం లేదు. భారత జాతీయ జంతువు పులి సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నది గంగా బేసిన్లోనే. గంగా పరీవాహక ప్రాంతంలో సుమారు 400 పెద్ద పులులు మనుగడ సాగిస్తున్నాయి. ప్రపంచంలోని షార్క్లో గంగానదిలో ఉన్న షార్క్లకు ప్రత్యేకత ఉంది. ఇక్కడ కనిపించే షార్క్ చాలా అరుదైన జాతికి సంబంధించింది. దీన్ని శాస్త్రీయంగా గ్లిఫిస్ గాంగెటికస్ అంటారు.. బెంగాలీలు ఈ షార్కు బాగ్ మాచ్ అని పిలుస్తారు.. అంటే టైగర్ ఫిష్ అని అర్థం.. ఈ షార్క్ కేవలం మంచినీటిలోనే కనిపిస్తుంది. కనీసం ఆరు అడుగుల ఆరు అంగుళాల పొడవున్న అతిపెద్ద షార్క్ ఇది. ప్రపంచంలోని ఇరవై అరుదైన షార్క్లో గంగలోని షార్క్ ఒకటి. ఇది మామూలు చేప కాదు. మనుషులపై దాడి కూడా చేయగల సత్తా ఉన్నది. గంగానదిలో మరో విచిత్రమేమంటే కళ్లులేని డాల్ఫిన్లు ఉన్నాయి. గంగ, బ్రహ్మపుత రివర్ బేసిన్లో కనిపించే అరుదైన జాతి డాల్ఫిన్లు ఇవి.. మేల్ డాల్ఫిన్ల కంటే ఫిమేల్ డాల్ఫిన్లు ఎక్కువ పొడవు ఉంటాయి. మేల్ డాల్ఫిన్ 7 అడుగుల పొడవు వుంటే, ఫిమేల్ డాల్ఫిన్ 9 అడుగుల పొడవు ఉంటాయి. ప్రపంచ నదీతీరాల్లో ఇంత విస్తారమైన జనసాంద్రత ఉన్న తీరప్రాంతం మరొకటి లేదు.. ఇంత అద్భుతమైన వన్యప్రాణి సంపద ఇంకోచోట కనిపించదు.. మానవ వికాసానికి, ఆరోగ్యానికి, సుసంపన్నతకు ఆలవాలంగా నిలిచింది కాబట్టే గంగానది ఈ దేశానికి దేవత అయింది.. వైష్ణవులకు విష్ణువు పాదాల దగ్గర పుట్టిన నది కాగా, శైవులకు శివుడి జటాజూటంలో చిక్కుకున్న మహాదేవిగా పూజలందుకుంటోంది. గంగానదీ తీర ప్రాంతంలో 76శాతం వ్యవసాయ క్షేత్రం గానీ, అర్బన్ ప్రాంతంగా కానీ అభివృద్ధి చెందినవే.. మిగతా తీర ప్రాంతం అభయారణ్యంగా ఉన్నాయి. గంగా పరీవాహక ప్రాంతంలో రాజాజీ నేషనల్ పార్క్ జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్, దుధ్వా. నేషనల్ పార్లు అతి పెద్దవి.

ఆసియా వైల్డ్ ఎలిఫెంట్లు ఈ అటవీ ప్రాంతంలో ఎక్కువగా ఉంటాయి. టైగర్లు, స్లాత్ బీయర్స్, వైల్డ్ క్యాట్, తోడేళ్లు, నక్కలు, రాయల్ బెంగాల్ టైగర్లు, బారాసింహాలు ఈ అడవుల్లో మనకు ఎక్కువగా కనిపిస్తాయి. గంగా డెల్టా ప్రాంతం మొసళ్లకు ప్రసిద్ధి. ఇక చేపలకైతే లెక్కే లేదు.. దాదాపు 150 రకాల జాతులకు చెందిన చేపలు గంగానదిలో మనకు కనిపిస్తాయి. ఒక నదిలో ఇన్ని రకాల జీవులు మనుగడ సాగించటం మరెక్కడా లేదు. ఇక పక్షులు.. గంగాతీరానికే ప్రత్యేకం.. కోయిలలు, కాకులు, గద్దలు.. బాతులు, నెమళ్లు, అబ్బో.. ఒకటా రెండా వేల రకాల పక్షులు, ఇతర భూ వాయుచరాలు గంగా పరివాహక ప్రాంతంలో చాలా చాలా కనిపిస్తాయి. ప్రీ హరప్పా సివిలైజేషన్ నుంచి ఇప్పటి వరకూ ఈ ప్రాంతం ఎకో రీజియన్గానే ఉంది.

కొంత పొల్యూట్ అయినా, ప్రధానమైన పర్యావరణ, అభయారణ్య రక్షిత ప్రాంతాలు ఇంకా సజీవంగానే ఉండటం విశేషం. అపారమైన జనరాశి.. అంతులేని జీవరాశి గంగానదీ తీరంలో మనుగడ సాగిస్తున్నదంటే అది గంగకున్న శక్తే.. దీని నీటిలోని స్వచ్ఛత.. ఇందులోని ఔషధ గుణాలు.. దీనిపైనుంచి వెళ్లే గాలిలోని పవర్ అన్నీ గంగాతీరానికి అపూర్వమైన శక్తిసంపదలనిచ్చింది. ఇంత విస్తారమైన జనజీవన స్రవంతి గంగానదీ స్రవంతితో అనుసంధానం కావటానికి ఈ నీటిలోని, ఈ గాలిలోని లక్షణాలే కారణం. మన పురాణాలు కానీ, ఇతిహాసాలు కానీ, మత గ్రంథాలు కానీ, ఏ ఒక్క దానికీ నిరాధారంగా ఎలాంటి పవిత్రతలు ఆపాదించ లేదనటానికి గంగ ఉదాహరణ. గంగను దేవతగా పూజించటానికి కారణం భారతీయ నాగరికత అంతా కూడా ఇక్కడే అభివృద్ధి చెందటం. భూమ్మీద జీవరాశి అస్తిత్వానికి కన్నతల్లిగా నిలిచింది కాబట్టే గంగ పవిత్రమైంది.. దేవత అయింది.. భాగీరథి.. అలకనంద.. గంగ, హుగ్లీ, పద్మ, మేఘన.. ఎన్ని పేర్లతో పిలిచినా పలికే అమ్మ అయింది.

**రచయితలకు ఆహ్వానం!**

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్తో..!

పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

OWNED, PUBLISHED BY **BOMMAKANTI SHRAVAN KUMAR**, PRINTED BY SUNDAY PRINTING PRESS, #3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR - 522006, ANDHRA PRADESH. PUBLISHED AT #4-36, BALWANTHAPOOR, MALLIAL MANDAL, JAGITIAL DISTRICT - 505452, TELANGANA, EMAIL ID: contact@evarthalu.com, PHONE NUMBER: 9440455811, EDITOR: **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NO.: TGTEL/25/A1385. CORPORATE OFFICE: #1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI DISTRICT - 500010, TELANGANA. Landline: 040-35673004.